నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
ఆదివారం | డిసెంబర్ 01. 2024 | www.navatelangana.com

'సమూహ' రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

నవ తెలంగాణ మహబూబ్ నగర్



'సమూహ' సెక్యులర్ రైటర్స్ ఫోరం రాష్ట్ర మహాసభలు డిసెంబరు 14వ తేదీన పట్ట ణంలో జరుగుతున్నట్టు ఆహ్వాన సంఘం నాయకులు ప్రకటించారు. శని వారం 'సమూహ' కరపత్రాలను రాష్ట్ర బాధ్యులు కాత్యాయని విద్మహే, మెట్టు రవీందర్, సుంకిరెడ్డి నారాయణరెడ్డి ఆవిష్కరించారు. భారత రాజ్యాంగం ఆదర్శ వంతమైన లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్య స్థాపనకై అన్ని మతాలు కలిసి సహోదరత్వంతో కలిసి సుఖంగా జీవించడానికి అనువైన వాతావరణం భారత రాజ్యాంగం కల్పించిందన్నారు జిల్లాలోని ప్రజాస్వామ్య వాదులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలను మున్సిపల్ చైర్ పర్సన్ సందర్శన

నవతెలంగాణ-జడ్చర్ల



ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కోనేటి పుష్పలత నర్సిములు శనివారం జడ్చర్ల చైర్ పర్సన్ కోనేటి పుష్పలత 17 వ వార్డ్ కౌన్సిలర్ చైతన్యతో కలసి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను సందర్శించారు. కళాశాలలో ఉన్న వసతులను పరిశీలి ంచారు. కళాశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.కళాశాల సిబ్బంది చైర్ పర్సన్ కోనేటి పుష్పలతను శాలువా,పూలదండలతో సన్మానించారు.ఇంచార్జి ప్రిన్సిపాల్ నూర్జహత్ ,అధ్యాపకులు విద్యాసాగర్,కోదండ రామయ్య, తిరుపతమ్మ,తిరుపతి రెడ్డి, హేమలత,గురునాథ్ రెడ్డి, శ్రీనివాస్,నరసింహులు, పరమటయ్య పాల్గొన్నారు

మహబూబ్‌నగర్ అభివృద్ధి పనులకు రూ.143.53 కోట్ల నిధులు

- మహబూబ్ నగర్ జిల్లా 143.53 కోట్ల నిధులు..
- ఉమ్మడి జిల్లాకు సంబంధించిన అభివృద్ధి పనులకు రిమోట్ ద్వారా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్‌ప్రాంతీయ ప్రతినిధి

ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా శనివారం మహబూబ్ నగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన రైతు పండగ కార్యక్రమంలో పాల్గొని ఉమ్మడి జిల్లాలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రూ. 143.53 కోట్ల నిధులతో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.మహబూబ్ నగర్ పట్టణంలో ఉర్దూఘర్, శాదిఖాన, స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణానికి రూ. 45 కోట్ల నిధులతో శంఖుస్థాపన చేశారు.ఉమ్మడి జిల్లాలోని నియోజకవర్గాల్లో 25 బి.టి రోడ్లకు రూ. 49.90 కోట్లు, తాండాల నుండి గ్రామాలకు వెళ్లే మట్టి రోడ్లను బి.టి రొడ్డుగా మార్చేందుకు రూ. 10.68 కోట్ల నిధులతో చేపట్టే పనులకు శంఖుస్థాపన చేశారు. మిడ్జిల్ నుండి కొత్తపల్లి కి వెళ్ళే బీటీ రోడ్డును రెండు వరసల రోడ్డు గా మార్చేందుకు రూ.25 కోట్లనిధులతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేశారు.మహబూబ్ నగర్ పోతులమడుగు వద్ద రూ. 2.65 కోట్ల నిధులతో ఏర్పాటు చేసిన మినీ స్టేడియంకు ప్రారంభోత్సవం చేశారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మానవపాడు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం అప్గ్రేడ్ కొరకు రూ. 3.25 కోట్లు, నందిన్నె కేజీబీవీ కి రూ. 2.70 కోట్లు, గట్టు కే జి.బి.వి కి రూ. 2.05 కోట్ల నిధుల పనులకు శంఖుస్థాపన చేశారు. అదేవిధంగా గద్వాల సెంట్రల్ డ్రగ్ కంట్రోల్ స్టోర్, ప్రభుత్వ వైద్య కళాశాలను వర్చువల్ గా ప్రారంభోత్సవం చేశారు.





టీఆర్ఎస్ వాళ్లు ఏడుస్తూనే ఉండండి..



ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

మేం రైతులకు పండుగలు చేసుకుంటూ ముందుకు పోతాం అని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. శనివారం రైతు సంబరాల్లో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం అమిస్తాపూర్ గ్రామ సమీపంలో రైతు పండుగ బహిరంగ సభను ఏర్పాటు చేశారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..మీలాగే మేము ఉంటామని అనుకోవద్దు ఏ అంశాన్ని వదిలిపెట్టం అని హెచ్చరించారు.మీరు ధర్నాలు, ఉద్యమాలు చేస్తాము అంటే చూస్తూ ఊరుకోం పదేళ్లలో రైతులకు చేసింది ఒక్కటి లేదు, పాలమూరును ఎడారి చేశారు అని విమర్శించారు.కాళేశ్వరం లేకుండానే మా ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికతో రికార్డ్ స్థాయిలో వరి ధాన్యం ఉత్పత్తి సాధించిందని గుర్తు చేశారు.మాది దొరల ప్రభుత్వం కాదు.. ప్రజల ప్రభుత్వం.. రాబోయే నాలుగు సంవత్సరాలు రైతు పండుగలు చేస్తాం పని ధైర్యం చెప్పారు. నల్లగొండ జిల్లాలో ప్రారంభించిన శ్రీశైలం సొరంగ మార్గం ప్రాజెక్టు వద్ద సమీక్ష చేశామని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తికి సమీక్ష చేశామన్నారు.గత పాలకులు గోదావరిపై ఏమన్నా చేశారా అంటే.. కాళేశ్వరం కుదవపెట్టి .. మేడిగడ్డ, అన్నారు బ్యారేజీలను కుప్పకూలిచారని విమర్శించారు. ఆగస్టు 15లోగా 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి 15 రోజుల్లోనే 18 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేశాం. దేశ చరిత్రలోనే ఇది ఒక రికార్డు అన్నారు. .రైతుల సమస్యల పట్ల నీలాగా దుప్పటి కప్పుకొని పడుకోలేదని, మీ పదేళ్ల పాలనలో పంట నష్టం పరిహారాన్ని పట్టించుకోలేదు మేము అధికారంలోకి రాగానే పంట నష్టపోయిన రైతులకు 100 కోట్లు విడుదల చేశామన్నారు.

కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటాలను దక్కించుకోవాలి : సీఎం ఏ.రేవంత్ రెడ్డి



నవ తెలంగాణ మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ ప్రయోజనాలకు వీసమెత్తు నష్టం వాటిల్లకుండా ట్రిబ్యునల్ ఎదుట సమర్ధవంతమైన వాదనలు వినిపించాలని ఆదేశించారు. అందుకు అవసరమైన సాక్ష్యాధారాలు, రికార్డులు, ఉత్తర్వులు సిద్ధంగా ఉంచుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులను, న్యాయ నిపుణులను అప్రమత్తం చేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలో సాగునీటి పరిస్థితి, కృష్ణా గోదావరి జలాలపై ఉన్న అంతరాష్ట్ర వివాదాలు, నీటి వాటాల పంపిణీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర పునర్వ్యవస్తీకరణ చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల నీటి వాటాలు, ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులను బ్రజేష్కుమార్ ట్రిబ్యునల్ నిర్ణయించాల్సింది. ట్రిబ్యునల్ ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అభిప్రాయాలను, ఆధారాలను మాత్రమే సేకరించింది. త్వరలోనే ట్రిబ్యునల్ ఎదుట రాష్ట్రాలు తమ వాదనలు వినిపించాల్సి ఉంటుందన్నారు. ఆ తర్వాత ట్రిబ్యునల్ నిర్ణయం వెలువడుతుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. కృష్ణా పరివాహక ప్రాంతానికి సంబంధించి ఇప్పటివరకు ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పులు, ఏయే ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్లను ఇప్పటికే ట్రిబ్యునల్కు సమర్పించారు.. జలశక్తి మంత్రిత్వ శాఖకు ఇచ్చిన నివేదికలన్నింటినీ వరుస క్రమంలో సిద్ధంగా ఉంచుకోవాలని, వాటి ఆధారంగా ట్రిబ్యునల్ ఎదుట పకడ్బందీగా వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు, అంతర్జాతీయ నీటి సూత్రాల ప్రకారం నదీ పరివాహక ప్రాంతాన్ని బట్టి అదే దామాషా ప్రకారం నీటి కేటాయింపులుండాలి. కృష్ణా పరివాహక ప్రాంతం తెలంగాణలో 70 శాతం ఉండగా.. ఏపీలో కేవలం 30 శాతం ఉంది. అదే వాదనల ప్రకారం 1005 టీఎంసీల్లో 70 శాతం నీటి వాటా తెలంగాణకు దక్కేలా వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.పోలవరం ద్వారా 80 టీఎంసీల గోదావరి జలాలను ఏపీ కృష్ణా డెల్టాకు వినియోగిస్తున్నందున, వాటికి బదెలెగా నాగార్జునసాగర్ ఎగువన 45 టీఎంసీలు తెలంగాణకు నీటి కేటాయింపులున్న విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఆ నీటి వాటాను ఎగువన ఉన్న ప్రాజెక్టుల ద్వారా వినియోగించుకునే ప్రణాళికను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. బ్రజేష్కుమార్ ట్రిబ్యునల్ నీటి వాటాల పంపిణీ ఇప్పటివరకు పూర్తి చేయనందున, కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీల నిర్ణయాలను ఎందుకు పట్టించుకోవాలని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ట్రిబ్యునల్ నీటి వాటాల పంపిణీ పూర్తయ్యేవరకు గోదావరి, కృష్ణా బోర్డుల జోక్యం ఉండకూడదని సుప్రీం కోర్టులో వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.వివిధ ప్రాజెక్టుల ద్వారా కృష్ణా జలాల్లో కోటాకు మించి ఎక్కువ నీటిని ఏపీ తరలిస్తోందని చర్చ జరిగింది. నీటి ప్రవాహాన్ని శాస్త్రీయంగా లెక్కించే టెలీ మెట్రీ విధానంతో దీనికి అడ్డుకట్ట వేసే వీలుందని అధికారులు సీఎంకు వివరించారు. టెలీ మెట్రీ పరికరాలకయ్యే రూ.12 కోట్లు రెండు రాష్ట్రాలు చెరి సగం చెల్లించాలని అధికారులు సీఎంకు వివరించారు. అవసరమైతే మొత్తం డబ్బులు ముందుగా భరించి టెలీమెట్రీ అమల్లోకి తీసుకురావాలని, ఏపీ ఇచ్చినప్పుడు రీయింబర్స్ చేసుకోవాలని సీఎం సూచించారు.నీటి వినియోగం విషయంలో జరుగుతున్న అన్యాయానికి అడ్డుకట్ట వేయాలని అధికారులను ఆదేశించారు.ప్రాజెక్టులు, నీటి వాటాలకు సంబంధించి సమర్థంగా వాదనలు వినిపించేందుకు 2014 నుంచి ఇప్పటివరకు ఉన్న జీవోలు, తీర్పులే కాకుండా.. ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన జీవోలు, మెమోలు, ప్రాజెక్టుల డీపీఆర్లు, అప్పటి నుంచి నీటి వాటాల్లో తెలంగాణకు జరిగిన నష్టాలపై సమగ్రంగా నివేదిక తయారు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, స్టాండింగ్ కౌన్సిల్ వైద్యనాథన్, ఏజీ సుదర్శన్రెడ్డి, అడిషనల్ ఏజీ రజనీకాంత్ రెడ్డి, ప్రభుత్వం తరఫు న్యాయవాది ఖుష్ వోరా, సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శేషాద్రి, సీఎం సెక్రెటరీ మాణిక్రాజ్, నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఇరిగేషన్ కార్యదర్శి ప్రశాంత్ పాటిల్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన అవసరం

- ఎంఈఓ కృష్ణయ్య



నవతెలంగాణ -మహబూబ్ నగర్

18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు వినియోగం పట్ల అవగాహన కలిగి ఉండాలని మహబూబ్‌నగర్ రూరల్ ఎంఈఓ కృష్ణయ్య అన్నారు.శనివారం మణికొండ పాఠశాలలో విద్యార్థులకు మాదిరి ఎన్నికలు నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిదిగా పాల్గొన్న మండల విద్యాశాఖాధికారి కృష్ణయ్య గారు పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగం, ప్రజాస్వామ్యం పట్ల అందరికీ అవగాహన ఉండాలన్నారు. ఈసందర్భంగా రెండు పోలింగ్‌బూత్ లను ఏర్పాటు చేశారు.వీటిని ఎంఈఓ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ పద్మమ్మ ప్రారంభించారు.ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ మాట్లాడుతూ పాఠశాలలో ప్రజాస్వామ్యం పట్ల అవగాహన కల్పించడం మంచి పరిణామం అని అన్నారు. ప్రధానోపాధ్యాయులు కె.రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాలలో ఎన్నికలు నిర్వహించడం ద్వారా ఓటు విలువ,ప్రజాస్వామ్య విలువలు మెరుగు పడుతాయని అదే విధంగా పాఠశాలలో కొన్ని కమిటీల నిర్వహణకు ఈ మాదిరి ఎన్నికలు ఉపయోగపడుతాయన్నారు.ఈ కార్యక్రమ నిర్వహణ సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి,వెంకటయ్యల ఆధ్వర్యంలో నిర్వహించారని తెలిపారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన నలుగురు అభ్యర్థులో విఘ్నేష్ 99 ఓట్లతో గెలుపొందాడు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.నర్సప్ప, అన్వరుద్దిన్, కల్యాణి, ఎం.శ్రీరాములు, మధుసూధన్,జగదీష్ గౌడ్,వెంకటేష్, మల్లేష్,హన్మంతు,అక్తర్ హుస్సేన్, గోపీకృష్ణ, శ్రీరాములు శైలజ,చంద్రశేఖర్,నాగయ్యలు పాల్గొన్నారు..

బాదేపల్లి రంగనాయక స్వామినీ గుడి అభివృద్ధికి కృషి చేస్తా

- బీఆర్ఎస్ నాయకులు బోరవెల్లి సాయిరాం



నవతెలంగాణ-జడ్చర్ల

బాదేపల్లి రంగనాయక స్వామినీ గుడి అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని బీఆర్ఎస్ నాయకులు బోరవెల్లి సాయిరాం అన్నారు .జడ్చర్ల పట్టణంలోని బాదే పల్లి పెద్దగుట్ట రంగనాయక స్వామి వారిని శనివారం ఉదయం బీఆర్ఎస్ నాయ కులు బోరవెల్లి సాయిరాం దర్శించుకున్నారు. బోరవెల్లి సాయిరాం మాట్లాడుతూ బాదేపల్లి పెద్దగుట్ట రంగనాయక స్వామి కి ఎంతో చరిత్ర ఉందన్నారు. గుడి అభివృద్ధి విషయంలో రంగనాయక స్వామి పరిరక్షణ సమితి అధ్యక్షులు కాల్వా రామ్ రెడ్డికి ఎల్లవేళలా అండగా ఉండి గుడి అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. రంగనాయక స్వామి గుట్టపైన నిత్యం పూజ చేయుటకు పూజారి అందుబాటులో ఉంటారు అలాగే భక్తులు శనివారాలు సత్యనారాయణ స్వామి వ్రతాలు చేయడానికి కూడా ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని గుడి అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవ తెలంగాణ-గండీడ్

మండలంలోని రంగారెడ్డిపల్లి వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను శనివారం తెల్లవారు జామున పట్టుకున్నట్లు ఎస్ఐశేఖర్‌రెడ్డి తెలిపారు.అక్రమ ఇసుకను తరలిస్తున్నారని సమాచారం మేరకు ఇసుకట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేడు తెలంగాణ సాహితి దశాబ్ది ఉత్సవాలు

నవతెలంగాణ- మహబూబ్‌నగర్

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ సాహితీ దశాబ్ది ఉత్సవాలు ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.డి. ఖాజామైనద్దీన్, కొప్పోలు యాదయ్య, ప్రచారం కార్యదర్శి ఆర్. ప్రమోద్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక న్యూటౌన్ లోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఉదయం 10 గంటలకు తెలంగాణ సాహితీ ఉత్సవాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. మధ్యాహ్నం వరకు నివేదికలు, భోజనం అనంతరం మధ్యాహ్నం కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు.అతిథులుగా తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాళేశ్వరం శంకరం, తెలంగాణ సాహితీ రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్దన, ఉపాధ్యక్షులుమోహన్‌కృష్ణ, వాగ్దేవిజూనియర్ కళాశాల డైరెక్టర్ విజేత వెంకటరెడ్డి హాజరు కానున్నారని, కవులు కళాకారులు, సాహితీవేత్తలు, 'రచయి తలు, సాహిత్యాభిమానులు పాల్గొని కవి సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు.

చెన్నారెడ్డిపల్లి, యన్మంగండ్లలో టీబీ పరీక్షలు

నవతెలంగాణ నవాబ్ పేట

జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కృష్ణ, టీబీ నివారణ అధికారి డాక్టర్ మల్లికార్జున్ ఆదేశానుసారంగా నవాబుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎండీ రఫీక్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని యన్మంగండ్ల చెన్నారెడ్డిపల్లి, రుక్కంపల్లి గ్రామాల ఆరోగ్య ఉపకేంద్రంలో క్షయ వ్యాధి అనుమానితులను గుర్తించేందుకు ఆక్టీవ్ కేస్ ఫైండింగ్ (ఏసీఎఫ్)క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపులో భాగంగా మొత్తం 72 మంది అనుమానితులకు ఎక్రే తీయడంతో పాటు 16 మంది అనుమానితులకు కళ్లేపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది సూపెర్వైజర్స్ జయశీలా, విజయ ఎస్ రాజు బాలరాజ్, ల్యాబ్ టెక్నీషియన్ భవాని సింగ్, టెక్నీషియన్ శ్రీను,స్వాతి, హెల్త్ అసిస్టెంట్ మల్లేష్ ఏఎన్ఎం కేజియా, చెన్నారెడ్డిపల్లి గ్రామ నాయకులు జైపాల్ యాదవ్.ఆశా కార్యకర్తలు నర్సమ్మ,మల్లమ్మ,నీలమ్మ, జయమ్మ,రాములమ్మ ,చెన్నారెడ్డిపల్లి రుక్కంపల్లి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం



నవ తెలంగాణ -జడ్చర్ల

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫుడ్ పాయిజన్ కారణంగా జడ్చర్ల మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం చేశామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం గడుస్తున్న ఇప్పటివరకు విద్యారంగానికిమంత్రిని కేటాయించడంలో సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో మద్యానికి మంత్రి ఉన్నాడు, కానీ విద్యారంగానికి మంత్రి లేరని వారు ఆరోపించారు. చాలామంది విద్యార్థులు ఈమధ్య కాలంలో చదువుకోవడానికి బడుగు బలహీన వర్గానికి చెందిన వారు పాఠశాలకు చదువుకోవడానికి వస్తున్నారు. వారికి సరైన భోజనం అందించకుండా తీవ్ర ఇబ్బంది పెడుతుందన్నారు.సన్న బియ్యం ప్రతి పాఠశాలకు గురుకులాలకు, కేజీబీవీలకు, ఇస్తున్నామని మాయ మాటలు చెప్పడం తప్ప ఆచరణలో మాత్రం ఎలాంటి పరిస్థితి కనబడటం లేదన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిం చాలని వారు హెచ్చరించారు. లేనిచో ఎమ్మెల్యేలను, మంత్రులను, రోడ్లపై అడ్డుకుంటామని వారు తెలిపారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయ కులు బన్నీ, శివ, కార్తీక్ ,నరేష్, సురేష్ పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: ప్రభుత్వ పాఠశాలల బంద్ కు భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ కమిటీ పిలుపుమేరకు శనివారం మండల ఎస్ఎఫ్ఐ నాయకుల ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు బంద్ విజయవంతంగా కొనసాగింది. ఈసందర్భంగా మండల ఎస్ఎఫ్ఐ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ. సంక్షేమ రెసిడెన్షియల్, ప్రభుత్వ పాఠశాలల్లో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల్లో,గురుకుల లో,కేజీబీవీలో సన్న బియ్యం బియ్యం ఇస్తున్నామని మాయ మాటలు చెప్పడం తప్ప చేసింది ఏమి లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండిపడ్డారు.రాష్ట్రంలో విద్యార్థులకు నాణవమైన భోజనం అందించకపోతే మంత్రులను కూడా రోడ్లపై తిరగనివ్వమని హెచ్చరి ంచారు. కార్యక్రమంలో కృష్ణ,తిరుపతి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

గండీడ్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో భోజనం వికటించి విద్యార్థులు అనారోగ్యం పాలైన కారణంగా శనివారం ఎస్ఎఫ్ఐ విద్యాసంస్థల బంద్ పిలుపునివ్వడంతో మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం చేశామని మండల కార్యదర్శి మధుసూదన్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం గడుస్తున్న నేటికీ విద్యాశాఖ మంత్రినీ కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. పాఠశాలలో నాణ్యమైన భోజనం అందించకపోవడం ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించాలని లేదంటే ఎమ్మెల్యేలను, మంత్రులను రోడ్లపై అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తిరుపతి,కృష్ణ,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.





రైతు పండుగ సభకు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు



బాలానగర్‌లో..

నవతెలంగాణ- బాలానగర్

మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా అమిస్తాపూర్ లో జరుగుతున్న ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి రైతుమహాసభకు శనివారంబాలానగర్ మండలం నుండి 37 గ్రామపంచాయతీలలో ఒక్కొక్క గ్రామంలో బస్సులు తుఫాన్లు లో అధికంగా తరలి వెళ్లారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్. మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి. రఫిక్. హరి సింగ్ నాయక్. కార్యకర్తలు ఉన్నారు.

రాజాపూర్ : రాజపూర్ మండలం తిరుమలాపూర్ గ్రామం నుండి జడ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు భారీ బహిరంగ సభకు బయలుదేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుమ లపూర్ యాదయ్య సత్యనారాయణ గౌడ్ సుక్క నర్సింహులు సాకలిలింగం చింతకింది కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవాబ్ పేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున రైతు పండుగ సంబరాలు చేసుకునేందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ నిర్వహించి రైతు పండుగ జరుపుకునేందుకు మూడు రోజుల పాటు అధికారికంగా ఏర్పాటు చేసిన సభకు శనివారం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు రైతులు అభిమానులు మహిళలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.సందర్భంగా మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు పండుగ ఎందుకు జరుగుతోంది అంటే రైతులకు మద్దతు రుణమాఫీ కోసం 18,000 కోట్లు,రైతు భరోసా కోసం 7,625 కోట్లు,రైతు బీమా కోసం 1,455కోట్లు,పంటల బీమాకోసం1,300 కోట్లు,ఉచిత విద్యుత్10,444కోట్లు, 2023-24 ధాన్యం కొనుగోలు కోసం 10,547 కోట్లు,ఈ సీజన్ ధాన్యం కొనుగోలుకోసం సన్న వడ్ల బోనస్5,040 కోట్లు కెటాయించి రైతులకు వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించింది అని అందుకే రైతు పండుగ సంబరాలు రైతులతో జరుపుకుంటున్న ప్రభుత్వమన్నారు.



నవాబ్ పేటలో..



రాజాపూర్‌లో..

రండి సభకు కార్యకర్తలకు పిలిచిన ఎమ్మెల్యే

నవతెలంగాణ- బాలానగర్

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్ లో జరుగుతున్న రైతు భరోసామహాసభకు త్వరగా రావాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి శనివారం మండల పరిధిలోని పెద్దాయిపల్లి గేటు వద్ద త్వరగా కార్యకర్తలను వచ్చేయాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ నాయక్. మండల కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్వర రెడ్డి కార్యకర్తలతో త్వరగా సభకు రావాలని పిలుపునిచ్చారు.



ఏదైనా సమస్యలుంటే మాదృష్టికి తేండి

• పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వెంకటన్న గౌడ్



భోజనాన్ని పరిశీలిస్తున్న వెంకటన్న గౌడ్

నవతెలంగాణ-పెబ్బేరు

భోజనం, వసతి విషయంలో ఏమైనా సమస్యలుంటే మాదృష్టికి తీసుకురావాలని పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటన్నగౌడ్ విద్యార్థులకు సూచించారు. శనివారం ఆయన పెబ్బేర్ పట్టణంలోని ఎంజేపీ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందింస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ఉన్నారు.

యాసంగికి తుకాలు పోసుకోండి

• ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి నియోజకవర్గ పరిధిలోని అన్నదాతలందరూ యాసంగి పంటకు కావలసిన తుకాలు పోసుకోవాలని, పంటకు కావలసిన సాగు నిరు యధాతంగా అందిస్తామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వ హించిన నీటిపారుదల శాఖ సమీక్ష సమావేశంలో యాసంగి నీటి విడుదలపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిదృష్టికి తీసుకువెళ్లగా ఆయన దానికి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఆటంకం లేకుండా యాసంగి సీజన్ మొత్తం సాగునీరు అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు కూడా జారీ చేశారని పేర్కొన్నారు. కృష్ణా నదిలో పుష్కలంగా నీరు ఉన్నందున సాగునీటి విడుదలకు ఎలాంటి ఆటంకం లేదన్నారు. సాగునీటి పరమైన ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా నా దృష్టికి తీసు కురావాలని రైతులకు సూచించారు.

లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

• సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న జయలక్ష్మి

నవతెలంగాణ-వనపర్తి

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.జయలక్ష్మి డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో శనివారం ఎం.రాజు అధ్యక్షతన జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 73వ షెడ్యూలు పరిశ్రమల జీవోలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని , దేశంలోని అత్యధిక ధనవంతుల ఆదాయంపై సంపద టాక్స్ పెంచి విద్యా, ఆరోగ్యం, వ్యవసాయ రంగాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు విధానం రద్దుచేసి కాంట్రాక్టు ,ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి కావస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఇప్పటివరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్పా ఏమీ అమలు కాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కార్మికులను విస్మరిస్తున్నదని ఎన్నికల మేనిఫెస్టోలో కొన్ని కీలక వాగ్దానాలు చేసిందని వాటి గురించి ముఖ్యమంత్రిగాని, మంత్రులు గాని ఎక్కడ ప్రసావించడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పీఆర్సీ, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల క్రమ బధీకరణ, 2 లక్షల ఉద్యోగాల భర్తీ , స్కీం వర్కర్లలో అంగన్వాడి టీచర్లు, ఆశాలకు వేతనాల పెంపు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, కలాంగుల పింఛన్ పెంపు వాటి గురించే పట్టించుకోవడం లేదన్నారు. కార్మిక వర్గానికి వేతనాల సవరణవంటి హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయకపోవడం కార్మిక వర్గాన్ని తీవ్ర అసంతృప్తికి గురి చేస్తున్నదన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు బకాయి పడ్డ వేతనాలు వెంటనే చెల్లించాలని , మున్సిపల్ కార్మికులకు నెల నెల మొదటి వారంలో వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు సంక్షేమ పథకాలు దరఖాస్తులు చేసిన నెలల తరబడి ఇవ్వడం లేదని, పెండింగులో ఉన్న దరఖాస్తులను వెంటనే క్లియర్ చేయాలన్నారు. హమాలీలు, రవాణారంగా కార్మికులకు ఇతర అసంఘటిత రంగ కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, కే.సునీత, జిల్లా సహాయ కార్యదర్శి గంధం మదన్, ఆర్.ఎన్ .రమేష్, జిల్లా కోశాధికారి జి.శారద , జిల్లా నాయకులు బుచ్చన్న, నందిమల్ల రాములు, శ్రీనివాసులు,పెంటయ్య, దాసు, పుష్ప, రామచంద్రయ్య, రాజు, చంద్రయ్య, కృష్ణ, ఏ.కృష్ణయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

బిల్డింగ్ వర్కర్స్, బీడీ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేయాలి

నవతెలంగాణ- వనపర్తి

బిల్డింగ్ వర్కర్స్, బీడీ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేయాలని బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో గంధం మదన్ అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అతి పేదరికంలో జీవిస్తూ ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు గడుస్తున్నా బిల్డింగ్, బీడీ కార్మికులకు ప్రభుత్వం తొలివిడతలోనే ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. కార్మికులందరికీ సొంత స్థలాలు లేని వారికి స్థలం కేటాయించి ఇండ్ల నిర్మాణం చేపట్టేందుకు ఆర్థిక సహాయం అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరచారి, నందిమల్ల రాములు, బాలస్వామి, రాములు, కే.వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ తర్వాత కొత్త జీవితం

• సాయుధ దళాల అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి



బీచుపల్లి దంపతులను సన్మానిస్తున్న ఏఎస్పీ వీరారెడ్డి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ప్రభుత్వ ఉద్యోగస్తుడికి ఉద్యోగ విరమణ తర్వాత కొత్త జీవితం మొదలవుతుందని సాయుధ దళాల అడిషనల్ ఎస్పీ వీరారెడి అన్నారు. ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై బీచుపల్లి శనివారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లాఎస్పీ కార్యాలయంలో సాయుధ దళాల అడిషనల్ ఎస్పీ బీచుపల్లి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పదవీ విరమణ అనేది ప్రతి ఉద్యోగికి సహజమని, ఈ సమయంలో సంతోషం బాధ రెండూ ఉంటాయన్నారు. ఈ సమయంలో ఒక వ్యాపకం పెట్టుకుని నచ్చిన రంగంలో ముందుకు సాగుతూ కుటుంబంతో సంతోషంగా గడపాలన్నారు. అనంతరం ఆయన ప్రభుత్వం నుంచి వచ్చిన జీపీఎఫ్, ఇన్సూరెన్స్, భద్రత బిల్సులను అందజేశారు. ఇంకా రావాల్సిన బెనిఫిట్స్‌ను త్వరగా అందేలా చూడాలని సెక్షన్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రిజ ర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, ఆత్మకూరు ఎస్సై నరేందర్, సూపరింటెండెంట్లు సయ్యద్ ఇంతియాజ్, రాజవర్ధన్, సీనియర్ అసిస్టెంట్ వినోద్, ఎస్పీసీసీ మధు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీసులను కార్యకర్తల్లా పనిచేయిస్తున్నారు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

రైతు పండుగ సంబరాల పేర మహబూబ్‌నగర్‌లో నిర్వహిస్తున్న రైతు సదస్సుల్లో శాంతి భద్రతను కాపాడాల్సిన పోలీసు వ్యవస్థను ప్రభుత్వం కార్యకర్తల లాగా పని చేయిస్తున్నారని బీఆర్ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ అన్నారు. శనివరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సదస్సుకు రైతులు రానేరామని కరాకండిగా చెప్పడమే కాక గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేయడానికి వచ్చిన ప్రచార రథాలను ఎక్కడి అక్కడ అడ్డుకున్నార న్నారు. దీంతో దిక్కుతోచనే స్థితిలో పడ్డ ప్రభుత్వం పోలీస్ పహారా నడుమ మహిళలను, రైతులను బలవంతంగా సదస్సుకు తరలించడం ఈ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. రైతుల రుణమాఫీ , రైతుల బీమా, రైతు భరోసా, రైతు కూలీల రైతు భరోసా, ధాన్యంపై 500 బోనస్, ధాన్యం కొనుగోలు ఎగ్గొట్టి ఏ ముఖం పెట్టుకొని రైతు సంబరాలు చేస్తున్నారని దీనికి ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళా సంఘాల సభ్యులు, పోలీసులకు టార్గెట్ ఇచ్చి జనాన్ని తరలించడం విడ్డూరంగా ఉంద న్నారు. పోలీసు వ్యవస్థను సభలు సమావేశాలకు భద్రత కల్పించడానికి ఉపయోగించుకుంటారు కాని ముఖ్యమంత్రి సమావేశానికి ప్రజలను తరలించడానికి ఉపయోగించలేదన్నారు. దీనిని ప్రజాస్వామ్యవాదులందరూ ఖండించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కనులు తెరిచి ఇచ్చిన హామీలు అమలు చేసి ప్రజల అభిమానాన్ని పొందాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సూర్యవంశం గిరి ,చిట్యాల రాము, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థ అస్తవ్యస్తం

• విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం
• ఫుడ్ పాయిజన్ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలి
• వామపక్ష విద్యార్థి సంఘాల డిమాండ్
• పాఠశాలల బంద్ విజయవంతం

నవతెలంగాణ- వనపర్తి

రాష్ట్రంలో విద్యావ్యవస్థ రోజురోజుకూ అస్తవ్యస్తంగా మారుతోందని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల బంద్ వనపర్తి జిల్లా వ్యాప్తంగా విజయవం తమైంది. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్, పీడీఎస్‌యూ నాయకులు గణేష్, వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బంద్‌చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ ఫాయిజాన్ కేసులు వెలుగుచూస్తున్నా ప్రభుత్వం కనీసం స్పందించడం లేదన్నారు. విద్యావ్యవస్థ పై ముఖ్యమంత్రి రివ్యూ చేసి ఈ తరహా ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్‌తో ఇప్పటికే నలుగురు విద్యార్థులు మృతి చెందగా, 920 మంది ఆస్పత్రి పాలయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పాఠశాలలు, వసతి గృహాలకు నాసిరకం బియ్యం, నిత్యవసర వస్తువులు అందించకుండా అధికారులు తనిఖీలు చేపట్టాలన్నారు. పెరిగిన ధరలను అమలు చేస్తూ నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరన్న నాయక్, నీలోత్పల్, భరత్, మోహన్, శ్రీకాంత్, ఆంజనేయులు కార్తీక్, హరీష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్, పీడీఎస్‌యూ నాయకులు పాల్గొన్నారు.

అస్పత్రి పాలౌతున్నా పట్టించుకోరా..

వీపనగండ్ల: ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజతో విద్యార్థులు ఆస్పత్రి పాలౌతున్నా పట్టించుకోరా అని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రామకృష్ణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం ఎస్ఎఫ్ఐ నాయకులు మండల కేంద్రంతో పాటు గోవర్ధనగిరి, తుంకుంట తదిర ప్రభుత్వ పాఠశాలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి మండలంలో పాఠశాల బంద్ విజయవంతమైందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్లో పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచడం లేదన్నారు. చాలీచాలని బడ్జెట్ కేటాయిస్తూ విద్యార్థుల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాట మాడుతోందన్నారు. ఫుడ్‌పాయిజన్ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని, ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

స్పందించని ప్రభుత్వం

పెబ్బేరు: రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ ఫాయిజాన్ కేసులు వెలుగుచూస్తున్నా ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, ఆంజనేయులు మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బంద్‌లో భాగంగా ఎస్ఎఫ్ఐ నాయకులు పెబ్బేరు మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలను బంద్ చేయించిన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా వ్యవస్థపై ముఖ్యమంత్రి రివ్యూ చేసి ఈ తరహా ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ,శేఖర్ సూరి, అజయ్, శివ, గణేష్, బాలు, అంజి తదితరులు పాల్గొన్నారు.



వనపర్తిలో మాట్లాడుతున్న వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు



వీపనగండ్లలో..

సీఎం బాధ్యత వహించాలి

మదనాపురం: పాఠశాలలో జరుగుతున్న వరుస ఘటనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటి పిలుపు మేరకు కొత్తకోటలోని ప్రభుత్వ పాఠశాలలను బంద్‌చేయించి ప్రధానోపాధ్యాయులకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి లేకుండా ఏడాదిగా పాలన కొనసాగుతోందన్నారు. భోజనంలో నాణ్యత పాటించక పోవడం వల్లే ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థకు గురవుతున్నారన్నారు. మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించి నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. వంట కార్మికులకు పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మం డల కమిటీ నాయకులు రాజేష్, మహేందర్, అంజి, జగదీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

మదనపురం మండల కేంద్రంతో పాటు అజ్జకోలు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలను ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రాజవర్ధన్ ఆధ్వర్యంలో బంద్ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష వైఖరివల్లే ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారన్నారు. మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించి నాణ్యమైన భోజనం అందించాలన్నారు. మండలంలో ప్రభుత్వ పాఠశాల బంద్ విజయవంతం చేసినట్లు తెలపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

బంద్ విజయవంతం

ఆత్మకూరు: ఆత్మకూరు, అమరచింత మండలాల్లో ప్రభుత్వ పాఠశాలలు బంద్ విజయవంతమైనట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవ, పీడీఎస్‌యూ నాయకులు వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఇటీవల మధ్యాహ్నం భోజనం వికటించి విద్యార్థులకు అస్వస్థతకు గురై ఆస్పత్రిపాలౌతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ నాయకులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో..



పెబ్బేరులో వినతి పత్రం ఇస్తున్న నాయకులు



కొత్తకోటలో..



మదనాపురంలో..

కాంగ్రెస్‌ది చేతల ప్రభుత్వం: ఎమ్మెల్యే మేఘారెడ్డి



పెబ్బేరులో బస్సులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి



వీపనగండ్ల నుంచి తరలి వెళ్తున్న నాయకులు

నవతెలంగాణ- పెబ్బేరు

గత ప్రభుత్వంలా మాటల ప్రభుత్వం కాదని కాంగ్రెస్‌ది చేతల ప్రభుత్వమని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జరుగుతున్న రైతు పండుగ సంద ర్భంగా పెబ్బేరు నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు తరలి వెళ్తున్న రైతులు, ప్రజలు వెళ్తున్న బస్సుని అయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రతిష్టాత్మకంగా రైతు పండుగ కార్యక్రమాన్ని జరుపుకొంటున్నామని అన్నారు. ఏడాదిలోనే 54 వేల కోట్లు రైతాంగానికి ఖర్చు పెట్టడం గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ పరిపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు జేజేలు కొడుతూ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్తుండడం శుభ పరిణామమన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గౌని ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, కాంగ్రెస్ నాయకులు రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పాలమూరుకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

వీపనగండ్ల: మహబూబ్‌నగర్‌లో నిర్వహించే రైతు పండుగ ముగింపు బహిరంగ సభకు వీపనగండ్ల మండల కేంద్రంతోపాటు ఉమ్మడి మండలంలోని గోవర్ధనగిరి, కల్వరాల, పుల్గర్‌చర్ల, గోపాల్దిన్నె , తూముకుంట, బొల్లారం, కొప్పునూరు, పెద్ద మారు, లక్ష్మీపల్లి, పెద్దదగడ, వెల్టూరు తదితర గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు ప్రత్యేక వాహనా ల్లో అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్, మండల రైతు బంధు మాజీ అధ్యక్షులు వల్లవాపురం నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్, పాన్‌గల్ సింగిల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్, మండల సీనియర్ నా యకులు సుదర్శన్ రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, బసవ రాజ్ గౌడ్, రవీందర్ రెడ్డి వెంకట రాజయ్య, గోపా ల్ నాయక్, ఎస్ వెంకట స్వామి, బి.వెంకట స్వా మి, మాజీ ఎంపిటిసి పెంటయ్య, చుక్క కరుణాకర్, సుధాకర్‌రెడ్డి, చిన్నంబాయి మండల అధ్యక్షుడు శేఖర్‌యాదవ్, కొల్లాపూ ర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామ చంద్రరెడ్డి, కొప్పునూరు సింగిల్ విండో వైస్ చైర్మన్ విద్యాసాగర్ మాజీ జెడ్పిటిసి కృష్ణప్రసాద్ యాదవ్, కొప్పునూరు మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్, కొత్త కళ్యాణ్ కుమార్, కోటేశ్వర్‌రెడ్డి, నాగరాజు, వడ్డేమాన్ బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్, అమరచింత నుంచి..

ఆత్మకూరు: ఆత్మకురు, అమరచింత మండలాలను నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో జరుగును రైతు పండుగ సదస్సుకు తరలి వెళ్లారు. ఆత్మకూరు పట్టణంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పరమేష్, పట్టణ అధ్యక్షుడు నలగొండ శ్రీనివా సులు, మాజీ మండల అధ్యక్షుడు రహమతుల్లా, జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్, మరి యు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అమరచింతలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గీత సంఘం చైర్మన్ గౌడ సంఘం చైర్మన్ నాగరాజ్ గౌడ్, మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు నుంచి...

వనపర్తి నియోజకవర్గం నుంచి..

వనపర్తి రూరల్ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు వనపర్తి నియోజకవర్గం నుండి రైతులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయచందర్ జెండా ఊపి వాహనాలను ప్రారంభించార. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య మున్సిపల్ కౌన్సిలర్ బి వెంకటేశ్, మున్సిపల్ కౌన్సిలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



వనపర్తి నుంచి..

న్యాయవిద్య అందుబాటులోకి రావడం శుభ పరిణామం

• రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా ప్రజలకు న్యాయవిద్య అందుబాటులోకి రావడం శుభ పరిణామమని రాష్ట్ర ప్రాణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్‌లో ఎస్‌డిఎం లా కళాశాల ప్రెషర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ. వనపర్తి జిల్లా విద్యా పర్తిగా పేరు గడించి కేజీ టూ పీజీ స్థాయి వరకు విద్యాలయాలు, కళాశాలలు ఉన్నాయని. 2024 విద్యా సంవత్సరం వనపర్తి జిల్లాలో లా కళాశాల కోర్సులు ప్రారంభం కావడంతో ఈ ప్రాంత విద్యార్థులకు దూరప్రాంతాలకు వెళ్లి విద్యను అభ్యసించే తిప్పలు తప్పాయని అన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి సువర్ణ భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు.

లాయర్ల పాత్ర కీలకం: ఎమ్మెల్యే

లా కాలేజ్ ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి మేఘ రెడ్డి హాజరై మాట్లాడుతూ న్యాయాన్ని కాపాడడంలో లాయర్ల పాత్ర కీలకమని ఎలాంటి హెూదాలో ఉన్న వ్యక్తినైనా ప్రశ్నించే హక్కు కేవలం న్యాయవాదులకు మాత్రమే ఉంటుందని ఇలాంటి న్యాయవాద చదువు అభ్యసించే ప్రతి ఒక్క విద్యార్థి న్యాయాన్ని కాపాడాలని ఆయన అన్నారు. న్యాయవ్యవస్థ చాలా పటిష్టమైనదని సందర్భాలు వేరైనా చివరికి న్యాయమే గెలుస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన మెడల్స్ బహుకరించారు. మొదటి సంవత్స రం విద్యాభ్యాసం కోసం కాలేజీలో చేరిన విద్యార్థులందరికీ గుర్తింపు కార్డులను ఆయన అందజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి.కృష్ణ , ప్రిన్సిపల్ భాస్కర్, కళాశాల ఎగ్జిక్యూటివ్ మెంబర్ అనంతరాజు, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ వైద్యుడు పగిడాల శ్రీనివాస్, పోలికపాడ్ మాజీ సర్పంచ్ సత్య శిలారెడ్డి, కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
ఆదివారం | డిసెంబర్ 01, 2024 | www.navatelangana.com

ఈ ఫైలింగ్ శిక్షణ



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

తెలంగాణ జ్యుడీషియల్ అకాడమీ ఆదేశానుసారం జిల్లా న్యాయస్థానం ప్రాంగణంలో కోర్టు సిబ్బందికి 57 మందికి ఈ సిటీ సామర్థ్య పెంపుపై ఈ ఫైలింగ్ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఈ ఫైలింగ్ అవగాహన కమ్యూనికేషన్ స్కిల్స్ ఎంతో ఉపయోగపడతాయన్నారు. కంప్యూటర్ స్కిల్స్ వల్ల మనం ఎక్కడ ఉన్నా మొబైల్ ఫోన్ ద్వారా కోర్టులో జరిగే కేసు విచారణ, వాయిదాలు కోర్టు ప్రొసీడింగ్స్ అన్ని మనం సులభతరంగా తెలుసుకోవచ్చన్నారు. న్యాయవాదులు వారి ఆఫీసు నుంచే ఈ ఫైలింగ్ చేసుకొనే సదుపాయం కల్పించబడిందన్నారు. ఫ్యూచర్‌లో పేపర్ లెస్ కోర్టుగా మార్చాలని ఈరోజును హిస్టారిక్ డేగా ఈ ఫైలింగ్ సిస్టం ఎక్స్‌పర్ట్‌గా కావాలని, 3.0 నుంచి 4.0గా అప్‌డెట్ చేయబడిందన్నారు. ఈ ట్రెనింగ్ వల్ల హిస్టారిక్ మూమెంట్ మంచి ఫౌండేషన్ నాగర్‌కర్నూల్ జిల్లా జ్యుడీషియల్ డిస్ట్రిక్ట్‌గా రాష్ట్రంలోనే మంచి పేరు తీసుకురావాలన్నారు. మన జిల్లా పరిధిలోని కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్ ప్రాంతాల్లో మీసేవ కేంద్రాలను కోర్టు ప్రాంగణంలోనే ప్రారంభించడం జరిగిందన్నారు. ఎలాంటి కక్షిదారులకు కేసు విషయం గురించి తెలుసుకోవచ్చు, ప్రెస్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా ప్రతినిధులు ఇలాంటి పోగ్రామ్‌ను కక్షిదారులకు చేరవేసే విధంగా కృషి చేయాలన్నారు. ప్రెస్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జి.సబితా, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ మౌనిక, న్యాయశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజనం పరిశీలించిన ఎంఈఓ



నవతెలంగాణ-వెల్దండ

మండలంలోని పెద్దాపూర్ కాంప్లెక్స్ పరిధిలో గల కుప్పగండ్ల పాఠశాలను మండల విద్యాధికారి చంద్రుడు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయుల విద్య బోధన తీరును గమనించారు. ఎఫ్ఎల్ఎన్, నాస్ మాక్ టెస్ట్ జవాబు పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే డిసెంబర్ 4న ప్రారంభమవుతుందని, అప్పటిలోగా విద్యార్థుల సామర్థ్యాలను పెంచి సంసిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం తరగతుల వారిగా విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకున్నారు.

అధిక పాల ఉత్పత్తి పై అవగాహన



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని మహాదేవుని పేట గ్రామంలో పాడి పశువులలో అధిక పాల ఉత్పత్తికి అవసరమైన వివిధ రకాల గడ్డి జాతి విత్తనాలు గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ప్రాంతీయ పశుగ్రాస కేంద్రం హైదరాబాద్ సీనియర్ శాస్త్రవేత్త డా.అంజు బాసేరా హాజరై మాట్లాడుతూ పాడి రైతులందరూ తప్పనిసరిగా అధిక పోషక విలువలు కలిగిన స్వల్ప కాలిక రకాలైన పీసీ-23, మొక్క జొన్న, సజ్జ, దీర్ఘకాలిక రకాలైన కో-29, సూపర్ నేపియర్, స్మార్ట్ నేపియర్, ఛాయా ట్రీ రకాలను సాగుచేసి అధిక పాల దిగుబడిని సాధించాలని సూచించారు. 40 మంది గ్రామ పాడి రైతులకు ఒక్కొక్కరికి ఒక కేజీ మల్టి కట్టింగ్ గడ్డి కో-29 విత్తన కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గో సంరక్షణ పరిరక్షకురాలు విజయ రెడ్డి, గ్రామ పాడి రైతులు యల్ల స్వామి, ఆంజనేయులు, సత్యనారాయణ, శివ, యు.రాజు, బాలయ్య రామచేంద్రి, నాగిరెడ్డి, నవీన్ రెడ్డి, మాధవ రెడ్డి, నాగరాజు, పి.తిరుపతి, మారుతి, తిరుపతి, రాజేందర్ రెడ్డి, బాలస్వామి ఉన్నారు.

మంత్రి కొండ సురేఖ మాట వెనక్కి తీసుకోవాలి

- స్వేరో రాష్ట్ర నాయకులు గిద్ద విజయ్ కుమార్
- ఆర్ఎస్పీపై 100 కోట్ల నిధుల దుర్వినియోగం నిరూపిస్తావా?

నవతెలంగాణ-తిమ్మాజిపేట

మంత్రి కొండ సురేఖ డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌పై మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని స్వేరో రాష్ట్ర నాయకులు గిద్ద విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ మంత్రి కొండా సురేఖ ఆర్ఎస్పీపై 100 కోట్ల నిధుల దుర్వినియోగం నిరూపిస్తావా అన్నారు. అలాగే టీపీసీసీ అధికార ప్రతినిధి మానవత్వం లేని మానవత్వారాయి తప్పుడు ఆరోపణలు చేస్తే ఉరుకునేది లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళా మంత్రిని స్వేరోస్‌లు గౌరవిస్తున్నాం కానీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ పేద విద్యార్థులకు చదువు అందించిన మేధావి డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు.మానవత్వం లేని మానవతారాయి టీపీసీసీ అధికార ప్రతినిధి కాంగ్రెస్ నాయకులు మాట్లాడిన ఆరోపణలను వెంటనే వెనక్కి తీసుకొని ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గురుకుల సెక్రటరీగా దాదాపు పది సంవత్సరాల కాలంలో ఎంతోమంది పేద విద్యార్థులకు ఉన్నత స్థానంలో నిలిపారు. మీకు చేతనైతే బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచిత విద్య వైద్య సేవలు అందేలా చూడాలని హితవు పలికారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీకి మోహన్ ఎంపిక



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

పెద్దకొత్తపల్లి జడ్పీహెచ్ఎస్‌లో చదువుతున్న పదో తరగతి విద్యార్థి మోహన్ 68వ ఎస్‌జీఎఫ్ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలంలో ఈనెల 28న జరిగిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కబడ్డీ పోటీలలో అండర్-14 విభాగంలో ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు బాలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 3 నుంచి భువనగిరిలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొననున్నాడని ఆయన తెలిపారు. ఆటలో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి రాష్ట్ర స్థాయి పోటీల కు ఎదుగుదలను, పట్టుదలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయుడు, పలువురు మోహన్‌ని అభినందించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-బిజినేపల్లి

మండల పరిధిలోని బోయాపూర్ గ్రామానికి చెందిన పోలె బొందయ్య శనివారం అనారోగ్యం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మరణించాడు. బొందయ్య కొడుకు కొన్నేళ్ల క్రితం చనిపోయాడు. బొందయ్య మరణంతో ప్రస్తుతం వీరి కుటుంబం దయనీయ పరిస్థితుల్లో ఉంది. ప్రస్తుతం వారి కుటుంబానికి ఎంతో కొంత ఆర్థికంగా ఉపశమనం లభించడం కోసం గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ దాసర్ల శ్రీకాంత్ తనవంతుగా మృతుని భార్య ఎల్లమ్మకు రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆర్థిక సాయం అందించిన దాసర్ల శ్రీకాంత్‌ను పలువురు అభినందించారు. ఆయన వెంట మిద్దె బాలయ్య, డి.మల్లేష్, సురేష్, కే.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు న్యాయం చేయాలి : బీఆర్ఎస్వీ

కొల్లాపూర్ రూరల్ : గురుకుల, సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో జరుగుతున్న ఫుడ్ పాయిజన్, ఆత్మహత్య ఘటనలపై న్యాయవిచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్వీ నాయకుడు డి.శేఖర్ డిమాండ్ చేశారు. శనివారం కొల్లాపూర్ ఎస్టీ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తికావస్తున్న గురుకుల వసతి గృహాల్లో 38 సార్లు ఫుడ్ పాయిజన్ బారిన పది వేల మంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారన్నారు. తదితర కారణాలతో దాదాపు 48మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయి సరస్వతి నిలయాలు స్మశానవాటికల్లా దర్శనం ఇస్తుంటే కనీస బాధ్యత లేని ఈ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నిరెత్తినట్టు వ్యవహరిస్తుందన్నారు. అదేవిధంగా బాధ్యత వహించాల్సిన మహిళా మంత్రి కొండా సురేఖ ఫుడ్ పాయిజన్‌కి కారణం హాస్టల్ ఫుడ్ తినడం వల్ల జరగలేదు. బయట ఫుడ్ వల్ల జరిగిందని అమాయక విద్యార్థుల పైన నిరాధార ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరంతరం పాఠశాల నుంచి బాసర, ఐఐటీ వరకు అన్ని విద్యాసంస్థలలో విద్యార్థులు రోజుకు ఒకరిద్దరు చొప్పున పిట్టల్లా రాలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా ఈ ప్రభుత్వం కనీస విచారణ చేపట్టకుండా ఉందంటే ఇవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని మండిపడ్డారు. ఇప్పటికైనా స్పందించి విద్యార్థులకు జరుతున్న అన్యాయాలపైన న్యాయవిచారణ జరిపించి కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో రవి, గణేష్, అర్జున్, సాయి, ప్రసాద్, వివేక్, మహేష్, రాజు పాల్గొన్నారు.



ఉమామహేశ్వర దేవస్థానానికి రూ.25లక్షలు విరాళం



నవతెలంగాణ-అచ్చంపేట

శ్రీశైలం ఉత్తర ద్వారంగా పేరుగాంచిన మండల పరిధిలోని ఉమామహేశ్వర దేవస్థానం అభివృద్ధికి, నిత్య అన్నదానానికి అచ్చంపేట రెడ్డి సేవా సంఘం అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, సంఘం నాయకులు రూ.25లక్షలు విరాళం ఇచ్చారు. సంబంధించిన చెక్కును ఆలయ కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డికి శనివారం ఇచ్చారు. మర్యాద గోపాలరెడ్డి ఉమామహేశ్వర క్షేత్రం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని వారి స్ఫూర్తితో రెడ్డి సంఘం తరుపున ఆలయ అభివృద్ధికి తమవంతు పాత్ర విరాళం ఇచ్చినట్లు తెలిపారు. దేవస్థానం ఆధ్వర్యంలో చేపట్టే ప్రతి కార్యక్రమంలో రెడ్డి సేవా సంఘం భాగస్వామ్యం ఉంటుందని రెడ్డి సేవా సంఘం అధ్యక్షులు తెలిపారు. ఉమామహేశ్వర స్వామి సన్నిధిలో రెడ్డి సేవ సంఘం నాయకులు ప్రత్యేక పూజలు, హోమం చేశారు. విరాళం ఇచ్చిన రెడ్డి సేవా సంఘం నాయకులను ఆలయ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో రెడ్డి సేవా సంఘం నాయకులు డా.గోవర్ధన్ రెడ్డి, ఆడపాల గోపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, తిరుపతి రెడ్డి, జైపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, బాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అడ్వకేట్ చంద్రా రెడ్డి, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం



నాగర్‌కర్నూల్‌లో..

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారాసింగ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్‌లు, ఆత్మహత్యల కలకలాలు సంచలనం రేపుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఒకవైపు రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ మరణాలు సంచలనంగా కనబడుతున్నా అధికారులు ప్రభుత్వ మంత్రులు, ముఖ్యమంత్రి ఎవరికీ కూడా సోయిలేకుండా కేవలం వారి సొంత ఆర్థిక ప్రయోజనాల కోసం మాత్రమే తాపత్రయపడుతున్నారు. తప్ప విద్యార్థుల సమస్యలపై ఏమాత్రం కూడా ఎవరు స్పందించడం లేదని మండిపడ్డారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి సరిపడా నిధులు ఇవ్వడం లేదని, దానిద్వారా కాంట్రాక్టర్లు నాసిరకమైన సరుకులను పాఠశాలలకు అందిస్తూ విద్యార్థుల మరణానికి ప్రత్యేక కారణమవుతున్నారన్నారు. కేవలం కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి సంబంధించిన వారు కాంట్రాక్టర్లుగా ఉండడం ప్రభుత్వ అండదండలతో విద్యార్థులను బలి తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులని ఏమాత్రం కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యం వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకానికి నిధులు కేటాయించి విద్యార్థులకు సమస్యలు లేకుండా పరిష్కారం చేయాలని బంద్‌లో డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బంద్ నిర్వహించారన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భానుచందర్, శివ, నవీన్, చందు, రాజేష్, గణేష్, శివ, యశ్వంత్, భాను, చరణ్, యాదగిరి, రమేష్, మహేష్, గణేష్, శివకుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



వెల్దండలో..



తెలకపల్లిలో..

తెలకపల్లి : గురుకుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజాన్‌తో అస్వస్థకు గురవుతున్న వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు (ఏఐఎస్ఎఫ్), (ఏఐవైఎఫ్) శనివారం నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలల బంద్ మండలంలో విజయవంతమైనట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు దేశముని ఆంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పల్లవి, శ్రీకాంత్, లక్ష్మి, తరుణ్ పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్ : రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో వరుసగా ఫుడ్ పాయిజన్ జరిగి అనేక మంది విద్యార్థులు అస్వస్థకు గురవుతున్నారని, ఈ సంఘటనలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జమాలుద్దీన్ ఫుడ్ పాయిజన్ సంఘటనలకు నిరసనగా రాష్ట్ర పిలుపు మేరకు కల్వకుర్తిలో విద్యాసంస్థల బంద్ నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో రావూఫ్, రహమాన్, సాయిచరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

వెల్దండ : ప్రభుత్వ విద్య సంస్థల్లో గురుకుల పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వసతి గృహాలలో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు బంద్ పిలుపులో భాగంగా మండలంలో ప్రభుత్వ పాఠశాలలలో శనివారం పీడీఎస్‌యూ నాయకులు పాఠశాలలు బంద్ చేయించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు సంతోష్, విద్యార్థి నాయకులు మధు, మల్లేష్, నితిన్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



పెంట్లవెల్లిలో..



కల్వకుర్తి టౌన్‌లో..

పెంట్లవెల్లి : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో శనివారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విజయవంతంగా బంద్‌ను పెంట్లవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యాక్రమంలో ఎస్ఎఫ్ఐ కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు సులిగిరి తరుణ్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మంజునాథ్ నాయకులు శివ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : మండలంలోని జనుంపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను ఎస్ఎఫ్ఐ జనుంపల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బంద్ చేసినట్లు గ్రామ కార్యదర్శి పి.మహేందర్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పి.శివశంకర్, వరప్రసాద్, నాగేష్, మహేష్, విజయ్, ఈశ్వర్ పాల్గొన్నారు.



కోడేరులో..

రైతు పండగకు తరలిన కాంగ్రెస్ నాయకులు



వెల్దండలో..

నవతెలంగాణ-వెల్దండ

మహబబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో నిర్వహించిన రైతు పండగ సభకు మండల కాంగ్రెస్ నాయకులు తమ తమ వాహనాలలో భారీ ఎత్తున తరలివెళ్లారు. వాహన ర్యాలీని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరమవుతున్నందున రైతు సంబరాలు నిర్వహిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి పాటుపడుతుందన్నారు. ప్రధానంగా రూ.2లక్షల రుణమాఫీ చేసి దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని చరిత్రను లిఖించిందన్నారు. రైతు సంబరాలకు మండల కేంద్రం తోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటుచేసి వెల్దండ తహసీల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, వ్యవసాయ శాఖ మండల అధికారి శోభారాణి, మంజుల, తనుజారాణి, ఆర్ఐ శంకర్ నాయక్, పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓలు రైతులను దగ్గరుండి రైతు సదస్సుకు తరలించారరు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్, మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రషీద్, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : పాలమూరులో జరిగే రైతు పండుగ సభకు తాళ్ళ నర్సింహా పురం గ్రామం నుంచి భారీ జనసంద్రంతో కాంగ్రెస్ యువ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్ బయలుదేరారు. ప్రజాపాలన ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా పాలమూరు జిల్లాలో ఏర్పాటుచేసిన రైతు పండుగకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాలతో వంగ రాజశేఖర్ గౌడ్ తాళ్ళ నర్సింహాపురం గ్రామస్తులతో కలిసి అధిక సంఖ్య జన సమీకరణతో పాలమూరు సభకు బయల్దేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : మహబూబ్‌నగర్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతుల పండుగకు శనివారం మండలంలోని అన్ని గ్రామాల నుంచి రైతులు భారీగా తరలివెళ్లారు. మండలంలోని తెలకపల్లి, దాస్‌పల్లి, కమ్మరెడ్డిపల్లి, గౌరెడ్డిపల్లి, గట్టు నెల్లికుదురు, రామ్రెడ్డిపల్లి, రాకొండ, గౌరారం, పెద్దూరు, ఆలేరు, చిన్న ముద్దునూరు, గడ్డంపల్లి, గౌతమ్‌పల్లి, బండపల్లి, బొప్పల్లి, వట్టిపల్లి, లక్నారం, గోలగుండం తదితర గ్రామాల నుంచి సంబంధిత వ్యవసాయ అధికారులు, సింగిల్ విండో డైరెక్టర్ వి.రాజ మహేందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, వీరారెడ్డి, సుకుమార్ రెడ్డి, మాధవరెడ్డి, బాల స్వామిల ఆధ్వర్యంలో రైతులు మహిళలు భారీగా తరలి వెళ్లారు.



కొల్లాపూర్ రూరల్‌లో..

పెద్దకొత్తపల్లి : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగే రైతు పండుగకు రేవంత్ రెడ్డి హాజరవుతున్న సందర్భంగా మహబూబ్‌నగర్‌కు మరికల్ గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు మడ్డి ఇమాన్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బయలుదేరినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ పుట్ట కృష్ణవేణి రాములు, నరేంద్ర చారి, ఎండి.నిరంజన్, అల్లావుద్దీన్ షా, శీను, కాకం శ్రీరాములు, కాకం రాముడు, వడ్డే వెంకటస్వామి, బింగి పర్వతాలు, కొల్లే ఈశ్వర్, బొల్లె జగన్, కుమ్మరి పెదకాశన్న, బొల్లె ఉదయ్ కుమార్, ఎండి.సలీం, దేవరపాగా రాజు, దేవరపాగా ప్రవీణ్, నత్త వేణు, జి.నరసింహ, కాంగ్రెస్ నాయకులున్నారు. అలాగే చంద్రకల్, పెద్ద కారుపాముల, యాపట్ల, దేవుని తిరుమలాపూర్, వెన్నచర్ల, సాతాపూర్, కల్వకోల్, జొన్నల బుగుడా, చెన్నారావుపల్లి, మారెడమాన్ దీన్నే తదితర గ్రామాల నుంచి కూడా రైతు పండుగకు భారీ సంఖ్యలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బయలుదేరారు. అలాగే మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లోకీనేని లక్ష్మణ్ రావు, మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య ఆధ్వర్యంలో గంట్రావుపల్లి నుంచి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రైతులు తరిలారు.

తాడూరు : రైతు విజయోత్సవరాలికి తాడూరు మండల కేంద్రం నుంచి కాంగ్రెస్ నాయకులు రైతులు శనివారం మహబూబ్‌నగర్‌కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా తాడూరు మండల కాంగ్రెస్ నాయకుకులు సంద మల్లయ్య మాట్లాడుతూ రైతుల విజయోత్సవ ర్యాలీకి తాడూరు మండల కేంద్రం నుండి పెద్ద సంఖ్యలో తరలి వెళ్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో యారా రమేష్, సాంబ శివుడు, బాలకృష్ణ, మల్లేష్, కోటీశ్వర్, చింతా హనుమంతు పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లిలో..



తెలకపల్లిలో..



తాడురులో..

'కుల గణన సర్వేలో వ్యక్తిగత వివరాలు సేకరించడం సరైనది కాదు'



నవతెలంగాణ-తాడూరు

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగలన సర్వే సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో, పట్టణాలలో వారి కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలు అనగా ఆధార్ కార్డులు, పాసుబుక్ నెంబరు, బ్యాంకు ఖాతా నెంబర్లు, మొబైల్ నెంబర్స్ సేకరిస్తున్నారని గోప్యంగా ఉండాల్సిన ఈ వివరాలు ఎందువలన ఇస్తున్నారు. తక్షణమే వీటిని నిలిపివేయాలని దళిత హక్కుల పోరాట సమితి(డీహెచ్‌పీఎస్) ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ కిరణ్మయికి వినతిపత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ మాట్లాడుతూ కులగనున్న సర్వే దానికే పరిమితం చేయకుండా ఇతర వ్యక్తిగత వివరాలు సేకరించడం వలన ప్రజల్లో తీవ్రమైన ఆందోళన నెలకొందన్నారు. ఇటీవల పక్క జిల్లా సంగారెడ్డిలో సేకరించిన వ్యక్తిగత వివరాల పత్రాలను రోడ్ల పైన పడేసిన వైనాన్ని పత్రికల్లో, మీడియాలో చూసామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సైబర్ నేరాలు పెరిగిపోతున్న ఈ సమయంలో ఇలాంటి వ్యక్తిగత వివరాలు సేకరించి ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం వారి కూలీనాలే కష్టం డబ్బులను ఖాతాలో ఉంటే అపహరించడం జరిగే పరిస్థితి ఉందన్నారు. అలాగే ఈ సేకరణల వల్ల వారు అడుగుతున్న ప్రశ్నల వల్ల రాబోయే కాలంలో ప్రభుత్వం సంక్షేమ పథకాల్లో కోత పెడుతుందని తీవ్ర ఆందోళన ప్రజలలో నెలకొంది.రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు ఈ ప్రభుత్వం ఎలాగూ చేయలేదు మాట తప్పింది. రైతులకు ఏదో వరగబెట్టినట్లు విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటన్నారు. తక్షణ ఇప్పటికైనా కుల గలన సర్వేలో వ్యక్తిగత వివరాలను సేకరించవద్దని, అలాగే రెండు లక్షల వరకు ఉన్న రైతులం దరికీ రుణమాఫీ చేసి రైతు ప్రభుత్వం మాదేనని కొద్ది కాలంలోనే ప్రభుత్వం మీద వ్యతిరేకత వచ్చింది. ఇలాంటి విధానాలనుసరిస్తే ఈ ప్రభుత్వం మనగడ అసాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాము, మండల అధ్యక్షులు బాలు, ఉపాధ్యక్షులు శివుడు నాయకులు నాగరాజు, రామకృష్ణ, శ్రీకాంత్, లత తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన..



నవతెలంగాణ-వెల్దండ

సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంఆర్సీ కార్యాలయం ఎదుట శనివారం ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అప్పటి ప్రతిపక్ష హోదాలో ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీ ప్రకారం సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. వీలుకాని పక్షంలో వెంటనే పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్నప్పటికీ ఏ హామీ కూడా నెరవేరలేదని, వెంటనే మాకు మీరు ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. లేని పక్షంలో దశలవారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. 15 రోజుల్లోగా మాకు న్యాయం జరగకపోతే సమ్మెకు వెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలయ్య, ఆంజనేయులు, పెంటయ్య చంద్రశేఖర్, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

మళ్లీ తెగిన కేఎల్ఐ కాలువ..



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని బర్కత్‌పల్లి గ్రామ సమీపంలో కేఎల్ఐ డీ-82 కాల్వకు మరోసారి గండి పడింది. ఇటీవల పైనుండి కాలువ నీరు ఎక్కువ కావడంతో బర్కత్‌పల్లి గ్రామ సమీపంలో కాల్వ తెగి సమీప పంటపొలాల్లోకి కాలువ నీరు చేరింది. కాల్వ నాసిరకం పనులతోనే కాల్వ మళ్లీ మళ్లీ తెగుతుందని రైతుల ఆరోపిస్తున్నారు. కాల్వ పనులు చేయాలని రైతులకు కోరారు.

ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు..



నవతెలంగాణ-పెంట్లవెల్లి

ఆంజనేయ స్వామి దేవాలయంలో కార్తీకమాస చివరి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంగ సత్యం గౌడ్, మోజర్ల కృష్ణయ్య, మోహన్ గౌడ్, గార్డుల లేవన్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గుండాలలో కార్తీక పూజలు..



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని గుండాల శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో చివరి కార్తీక శనివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు సప్త గుండాలలో పుణ్య స్థానాలు ఆచరించి అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



ప్రస్తుతం వాతావరణంలో ఏర్పడిన మార్పుల కారణంగా భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయి. కాబట్టి రైతులు అప్ర మత్తంగా ఉండాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. రైతులు పొలాల దగ్గర , ధాన్యం కొనుగోలు దగ్గర ఆం బెట్టిన వరి ధాన్యాన్ని తాటి పత్రాలు కప్పుకోవాలని సూచించారు.పత్తిరైతులు కూడా జాగ్రత్తలు పాటించాలన్నారు. అలాగే పొలాల దగ్గర విద్యుత్ సమస్య ఏర్పడినప్పుడు ట్రాన్స్ఫార్మర్ల వద్దకు వెళ్లే రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్వతహాగా మరమ్మతులు చేయవద్దని, సంబంధిత విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

బస్సులు ప్రారంభించిన కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



రైతు పండగ, రైతు అవగాహన కార్యక్రమాలకు జిల్లా నుండి పెద్ద ఎత్తున రైతులు వెళ్లడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. శనివారం ఐడిఓసి ఆవరణలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్సులను జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాలో ఈరోజు నిర్వహిస్తున్న రైతు పండుగకు జోగులాంబ గద్వాల జిల్లా నుండి 100 ప్రత్యేక బస్సుల్లో 5000 మంది రైతులు అందరినీ మహబూబ్ నగర్ కి తీసుకో వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ప్రయాణ సమయంలో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భోజనం, త్రాగునీటి వంటి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, మండల స్థాయి వ్యవసాయ అధికారులు, ఏపీఎం లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

భూమి తగాదాలతో వ్యక్తిపై దాడి

నవతెలంగాణ- ధరూరు



ధరూర్ మండలంలోని మన్నాపురం గ్రామానికి చెందిన కుర్వ వెంకటేష్ పై ఆరుగురు వ్యక్తులు మూకుమ్మడి దాడిచేసిన ఘటన జోగు లాంబ గద్వాల జిల్లా ధరూరు మండలంలోని మన్నాపురం జరిగింది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కుర్వ వెంకటేష్ పొలంలో ఉన్న మట్టిని గుంత తవ్వి కాప కృష్ణ పొలంలోకి ఎందుకు తరలిస్తున్నారని ప్రశ్నించి అడ్డుపడ్డారు.దీంతో అదే గ్రామానికి చెందిన కాప కృష్ణ,పవన్, అరవింద ప్రవీణ్, వారి భార్యలు ఏకమై వ్యవసాయ పొలం దగ్గర మూకుమ్మడి దాడి చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు

మంత్రికి మతి స్థిమితం లేదు

- బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



మంత్రి కొండ సురేఖ మతిస్థిమితం లేకుండా బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై మతి స్థిమితం లేని మాటలు సరికాదని జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య ఆరోపించారు.మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతగాక మౌలిక వసతులు కల్పించలేక మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులను పొట్టన పెట్టు కుంటున్నా దౌర్భాగ్య కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్నారు.మీ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి విద్యార్థులకు సరైన మౌలిక వసతులు కల్పించి ఉంటే ఈ రోజు 48 మంది విద్యార్థులు చనిపోయే పరిస్థితి వచ్చేది కాదన్నారు.ఏ మాత్రం ఇంకిత జ్ఞానం లేకుండా సిగ్గు లేకుండా ఒక అదనపు డీజీపీ స్థాయి హోదాను వదులుకొని పేద విద్యార్థులకు జ్ఞానాన్ని బోధించాలని కేసీఆర్ తలపెట్టిన కార్యదీక్షకు మార్గదర్శకులు అయినటువంటి ఆర్ఎస్ప్రవీణ్ కుమార్ పైన ఫుడ్ పాయిజన్ లో హస్తము అనడం మీ అంత దౌర్భాగ్య పరిస్థితి ఏది లేదన్నారు.డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పైన నిన్న ఒక మానవత్వం లేని మంత్రి కొండా సురేఖ పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకుల సెక్రెటరీ ఉన్నప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీల, పిల్లలను కొన్ని లక్షల మందిని ఉన్నంత స్థానంలోకి తీసుకెళ్లిన గొప్ప వ్యక్తి, అటువంటి వ్యక్తి గురించి మాట్లాడడం మీకు తగదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ గురుకుల సెక్రెటరీ ఉన్నప్పుడు ఏ విధమైన మంచి పనులు చేశాడో మీరు ఒకసారి రికార్డు చెక్ చేసుకోవచ్చుని అన్నారు.

క్రిష్ణ స్వామి దేవస్థానంలో అన్నదానం

- అన్నదాన దాత నీలి పల్లి చిన్న కృష్ణన్న

నవతెలంగాణ - మల్దకల్



సద్దనోనిపల్లి స్వయంభు శ్రీక్రిష్ణ స్వామి దేవస్థానందు శనివారం సం దర్భంగా దేవా లయ సన్నిధానంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చి స్వామి వారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు అవుతారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా దేవస్థాన ఈవో పురేందర్ ఆధ్వ ర్యంలో అన్నదానం చేశారు.ప్రతి శనివారం మరియు అమా వాస్య భక్తులకు అన్నదానకార్యక్రమం ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో శ్రీకృష్ణ స్వామి పూజ అర్చకులు పూజారి కృష్ణయ్య పూజారి పాండురంగ స్వామి, అన్నదాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



నవతెలంగాణ గట్టు

మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో మండల విద్యాధికారి నల్లారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం వండుతున్న వంటను పరిశీలించి ఏజెన్సీ తో తీసుకోవలసినటువంటి జాగ్రత్తలు వ్యక్తిగత పరిశుభ్రత పాత్రలను పరిశుభ్రత చేసే విధానం ఒకవేళ బియ్యంలో ఉన్నటువంటి రాళ్లను ఇతర కసురను వేరువేసి శుభ్రంగా బియ్యమును రెండుసార్లు మంచినీటితో కడిగి వంటకు మంచినీటిని ఉపయోగించి పిల్లలకు రుచికరమైనటువంటి వంటను వడ్డించాలని సూచించారు మధ్యాహ్న భోజన మెనూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంబాబు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాలల సింహగర్జన ను విజయవంతం చేయాలి



నవతెలంగాణ- అయిజరూరల్

క్రిమిలేయర్ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు తలపెట్టిన సింహ గర్జనను విజయవంతం చేయాలని కోరారు. డిసెంబర్ 1న హైదరాబాదులో జరుగు మాలల మహాసంగ్రామ సభ ను విజయవంతం చేయాలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గసభ్యులు మాల మల్లికార్జున పిలుపు నిచ్చారు. శనివారం తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో అయిజ పట్టణం లోని అంబేద్కర్ సర్కిల్‌నందుమాలలమహాసంగ్రామసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఆర్టీసీ బస్సుకు ఢీకొని వ్యక్తి మృతి

మల్దకల్ :మండలం కేంద్రంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో గల కుర్తి రావులచెరువు రోడ్డు దగ్గర ఈ ప్రమాదం జరిగింది.ఏఎస్ఐ ఈశ్వరయ్య తెలిపిన వివరాల ప్రకారం డిస్కవరీ బండి నంబర్ టిఎస్ 06 ఏసీ 5989 పై వెళ్తున్న చిన్న కిష్టన్న ఉప్పల గ్రామం.మల్దకల్ నుండి ఉప్పల గ్రామానికి బయలుదేరి మార్గమధ్యంలో ఆర్టీసీ బస్సుకు ఢీకొని మృతి చెందినట్లు తెలిపారు.ఇంకా వివరాలు తెలియాల్సింది.

నేడు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ- గట్టు

సంచాలకులు, విద్యాశాఖ తెలంగాణ అధికారి ఆదేశాల మేరకు మండలంలోని యూపీఎఫ్ ఎంపిహెచ్ డబ్ల్యు, ఎంఈఓ నల్లారెడ్డి శనివారం ఒక ప్రకటన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం" ప్రజాపాలన- ప్రజా విజ యోత్సవాలు "కార్యక్రమం సందర్భంగా మండలంలోని చదువుతున్న విద్యా ర్థులకు 6 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పునరుద్ధరింపదగిన వనరులుఅనే అంశం పై మండల స్థాయి వ్యాసరచన పోటీలు 01. 12. 2024 న ఉదయం11.00 గంటలకు మండల కేంద్రంలోని గట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు పెర్కొన్నారు.

పెండింగ్ లెప్రసీ సర్వే డబ్బులు విడుదల చేయాలి: సీఐటీయూ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



ఆశ వర్కర్లకు పెండింగ్ లో ఉన్న లెప్రసి సర్వే డబ్బులు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ సునీత డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న లెప్రసి సర్వే డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రోగ్రామ్ అధికారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఆశ వర్కర్ల చేత లెప్రసీ సర్వేలు చేయించిందని అన్నారు జోగులాంబ గద్వాల జిల్లాలో కూడా జిల్లాలోని ఆశా కార్యకర్తల చేత 14 రోజులపాటు సర్వే చేయించారని అన్నారు సర్వే చేసినందుకుగాను ప్రభుత్వం రోజుకు 70 రూపాయలు చొప్పున చెల్లిస్తామని చెప్పిందని అన్నారు కానీ సర్వే పూర్తయి సంవత్సరం గడిచినప్పటికీ ఇప్పటివరకు డబ్బులు విడుదల చేయలేదని అన్నారు ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని కమిషనర్ ఆఫీసులో సంబంధిత అధికారులను తమ యూనియన్ రాష్ట్ర నాయకత్వం కలవగా, డబ్బులను విడుదల చేశామని జిల్లా అధికారులకు పంపామని చెప్పారని అన్నారు DMHO కార్యాలయాలలో లేప్రసి డబ్బుల గురించి అడిగితే, ప్రభుత్వం లేప్రసి సర్వే డబ్బులు పంపలేదని చెబుతున్నారని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం మధ్య సమన్వయ లోపం వల్ల ఆశా కార్యకర్తలు తీవ్ర గందరగోళానికి లోనవుతున్నారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం లేప్రసి సర్వే డబ్బులు విడుదల చేయలేదా, లేకపోతే విడుదల చేసిన జిల్లాలలోని DMHO కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్నాయా అనే అంశంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు అసలే ఫిక్స్ డ్ వేతనాలు లేక అదనపు పని భారాలతో ఇబ్బంది పడుతున్న ఆశా కార్యకర్తలను, పని చేయించుకొని మరి ప్రభుత్వం, అధికార యంత్రాంగం మోసం చేయడం సరైనది కాదని అన్నారు.గతంలో చేసిన లేప్రసి సర్వే కు డబ్బులు ఇవ్వకుండా వేధిస్తుంటే మళ్లీ కొత్తగా లెప్రసి సర్వే చేయాలని ఆశా కార్యకర్తలపై ఒత్తిడి చేయడం ఎంతవరకు సమంజసకరమని ప్రశ్నించారు ఆశా కార్యకర్తల కష్టార్జితం ఎవరి జేబులలోకి వెళ్ళాయో చెప్పాలని డిమాండ్ చేశారు పెండింగ్లో ఉన్న లేప్రసి సర్వే డబ్బులు విడుదల చేసిన తర్వాతే ఈ సంవత్సరం లెప్రసీ సర్వేలో పాల్గొంటామని,కాదని ఒత్తిడి చేస్తే ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు షకీలా సుభాషిణి కవిత సత్యమ్మ సంధ్య సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత బీఆర్ఎస్ లేదు

- దీక్ష చేసినోడు ధనవంతుడు అయ్యాడు
- కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్



నవతెలంగాణ - మల్దకల్

అయ్యా బీఆర్ఎస్ నాయకుల్లారా..! కాంగ్రెస్ ను విమర్శించే అర్హత మీకు లేదని శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ అన్నారు... కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ మాజీ అధికారం ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ మాట్లాడుతూ సకలజనుల సౌభాగ్యమే కాంగ్రెస్ ధ్యేయం. అన్ని కులమతాలను సమానంగా అభివృద్ధి చేయడమే,కాంగ్రెస్ నైజం.కాంగ్రెస్ పెట్టిన భిక్షే తెలంగాణ.ఇది మరిచి మాట్లాడే వారు మూరు?లు. ఎందుకంటే తెలంగాణ పేరు చెప్పి దొంగ దీక్ష చేసి ధనవంతుడు అయ్యాడు కేసీఆర్. మరి అదే తెలంగాణ కోసం మరణించిన వారి కుటుంబాలు మరుగున పడిపో యాయి. ఉద్యమాలు చేసిన వారు ఒసే లేకుండా పోయారు. ఇది గత ప్రభుత్వ చరిత్ర . గత పది ఏళ్ల పాలనలో, అగ్రకులాల వారే ఆధిపత్యం చెలాయిస్తూ, బాగుపడడం జరిగిందన్నారు. కానీ అప్పులు చేసుకొని ఉద్య మాలు చేసిన వారి పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది. అందుకే గత ప్రభుత్వాన్ని సకలజనులు కూకటి వేళ్ళతో పెకిలించారు అనేది గుర్తుంచుకోవాలి.కేసీఆర్ దొంగ దీక్ష వలన తెలంగాణ రాలేదు అనేది జగమెరిగిన సత్యం. కేవలం సకల జనులు పోరాడితేనే కాంగ్రెస్ పార్టీ గుర్తించి తెలంగాణ కలను సహకారం చేసింది .ఇది గత అసెంబ్లీలో కేసీఆర్ ఒప్పుకున్నాడు. టిఆర్ఎస్ నాయకులు అందితే జుట్టు అందకపోతే కాళ్ళు అన్న చందంగా ఉంది. ఇకనైనా మీ ఊక దంపుడు ఉపన్యాసాలు మాని, అభివృద్ధి వైపు నడ పిస్తున్న కాంగ్రెస్ పార్టీకి సహకరించాల్సిందిగా కోరుతున్నాం.లేకపోతే గత పార్లమెంట్ ఎన్నికలలో పట్టిన గతే భవి ష్యత్తులోనూ పడుతుందన్నారు...ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ తాలుకా సీనియర్ నాయకులు శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ యాదవ్, అల్వాల రాజశేఖరరెడ్డి, ధరూర్ రవి,జయకృష్ణ, రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

డిసెంబర్ 3న తెలంగాణ యూత్ డే

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



తెలంగాణ జన సమితి అనుబంధ యువజన సమితి, విద్యార్థి యువజన, జన సమితి జిల్లా అధ్యక్షులు కే మధు ఆర్గనైజింగ్ కోఆర్డినేటర్ భద్రప్ప సమక్షంలో తెలంగాణ అమరుడు మలిదశ తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 3 న బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో "తెలంగాణ యూత్ డే" సదస్సు గోడ పత్రికను శనివారం జోగులాంబ గద్వాల జిల్లా తెలంగాణ జన సమితి కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమరుల స్ఫూర్తిని మరిచి పరిపాలన చేసిందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతిని తెలంగాణ యూత్ డే గా నిర్వహిస్తున్నాం. ఈ సందర్భంగా నిరుద్యోగుల, యువత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చే ప్రయత్నం చేశాము. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మేము లేవనెత్తిన జాబ్ క్యాలెండర్ ఏర్పాటు, రెగ్యులర్‌గా ఉద్యోగ నోటిఫికేషన్ల విడుదల, మెస్ బిల్లుల పెంపు, స్కిల్ సెంటర్ల ఏర్పాటు తదితర డిమాండ్లను పట్టించుకోలేదు. కానీ 10 నెలల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వీటిని పరిష్కరించింది. గత పదేళ్ళలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగులను తయారు చేసింది. కానీ ఒక లక్షా యాభైవేల ఉద్యోగాలు భర్తీ చేశామని తప్పుడు ప్రచారం చేసుకుంది. పది నెలల ప్రజా ప్రభుత్వంలో 50 వేల ఉద్యోగాలను భర్తీ చేసింది. జాబ్ క్యాలెండర్ ద్వారా మరిన్ని నోటిఫికేషన్లను జారీచేస్తుంది. గత బీఆర్ఎస్ పాలనలో ప్రయివేటు, ఐటీ రంగాలలో కూడా తెలంగాణ భూమిపుత్రులకు ఉద్యోగాలు దక్కలేదు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేసి ఈ రంగాలలో ఉద్యోగ ఉపాధి కల్పన మీద దృష్టి పెట్టింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి నిరుద్యోగులు, యువత తరపున కృతజ్ఞత తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్ రాజు కార్యకర్తలు వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం





నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

త్యాగాల తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో హాస్టల్స్ లలో గురుకుల పాఠశాలలో చదువును కొనసాగిస్తున్నారు వీరికి రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం అందిస్తున్న విద్యార్థులు పోష్టికంగా ఉండాలని ప్రైవేటు పాఠశాలల కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ర్యాంకులు తీసుకురావాలని ప్రభుత్వాలు హామీలను ఇస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడిచిపోతున్న ఇప్పటివరకు విద్యా శాఖ మంత్రి నియమించలేదన్నారు. విద్యా సంస్థల పైన పర్యవేక్షణ లేదు చాలా జిల్లా లోని మండల కేంద్రంలో ఎంఈఓ పోస్టులు డివో పోస్టులు ఖాళీగా మిగిలిపోతున్నాయి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వస్తువులు లేవు విద్యార్థి సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఉచిత పథకాల పేరుతోనే ప్రజల్ని పక్కదో పటించడం అనేది సరైనది కాదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మురళీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్,నరేష్,కిరణ్, కృష్ణ, నవీన్, రాము,భీమేశ్ పాల్గొన్నారు.

ధరూర్ : ధరూర్ మండల కేంద్రంలో ధరూర్ జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతంమైనట్లు పీడీఎస్‌యూ నడిగడ్డ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు చాంద్ పాషా అన్నారు.విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి సంవత్సరం అవుతున్న విద్యాశాఖ మంత్రిని నియమించక పోవడం సిగ్గు చేటు గత నెల రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో, హాస్టల్స్ గురుకుల పాఠశాలలో భోజన అనంతరం ఎంతో మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ భారిన పడి ప్రాణ పాయ స్థితిలో ఉన్న పట్టించుకోని ఉన్నతాధికారులు ప్రభుత్వ పాఠశాలల పై ఎందుకింత చిన్నచూపు చూస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో హాస్టల్స్ లలో గురుకుల పాఠశాలలో చదువును కొనసాగిస్తున్నారు వీరికి రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం అందిస్తున్న విద్యార్థులు పోష్టికంగా ఉండాలని ప్రైవేటు పాఠశాలల కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ర్యాంకులు తీసుకురావాలని ప్రభుత్వాలు హామీలను ఇస్తున్నారు విద్యా సంస్థల పైన పర్యవేక్షణ లేదు చాలా జిల్లా లోని మండల కేంద్రంలో ఎంఈఓ పోస్టులు డివో పోస్టులు ఖాళీగా మిగిలిపోతున్నాయన్నారు.ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వస్తువులు లేవు విద్యార్థి సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఉచిత పథకాల పేరుతోనే ప్రజల్ని పక్కదో పటించడం అనేది సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నడిగడ్డ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమల్ లడ్డు ,జిల్లా ఉపాధ్యక్షుడు రాకేష్, కమిటీ సభ్యులు తిరుమల్ ,రాజు ,శివ కుమార్ పాల్గోన్నారు

గట్టు : రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నిరసిస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గట్టు మండల బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హలీంపాష నాయకులు రాంరెడ్డి, వీరేష్, శ్రీనివాస్, అంజి, తిరుమలేష్, వీరేష్, గణేష్, నరేష్ తదితరులు పాలుగోన్నారు



రైతులను నట్టేట ముంచి సంబరాలా

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.కురువ విజయ్ కుమార్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

రైతులను నట్టేట ముంచి రైతు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ కురువ విజయ్ కుమార్ ఎద్దేవా చేశారు.జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్ లో విజయ్ కుమార్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వరంగల్ రైతు డిక్లరేషన్ లో ఒకే సారీ రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని రాహులా గాంధీ తో అబద్దం మాట్లాడించి నేడు వారి ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ 9 వ తేదీన మొట్టమొదటి సంతకం రైతు రుణమాఫీ ఫైల్ పై సంతకం పెడుతా అన్న ముఖ్యమంత్రి మొదటిసారి మాటతప్పాడన్నారు.మళ్ళీ ఆగస్టు 15 లోపు రూ.2లక్షల రైతు రుణమాఫీ చేస్తా అంటూ పార్లమెంటు ఎన్నికలలో రాష్ట్రంలోని దేవుళ్లందరిపై ఒట్టు పెట్టి సంపూర్ణ రైతు రుణమాఫీ చేయకుండా కాంగ్రెస్ ఎన్నికలలో చెప్పింది రూ.40 వేల కోట్లు అని స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ మీటింగ్ లో చెప్పింది రూ.49,500 కోట్లు అని కేబినెట్లో చెప్పింది రూ.26 వేల కోట్లు ముందు చెప్పిన రైతుల లెక్క రూ.47 లక్షల రైతులకు రుణమాఫీ చేయాలని చెప్పారు.కానీ రూ.22 లక్షల మంది రైతులకు 17,934 వేల కోట్లు మాత్రమే రైతురుణమాఫీ చేశారన్నారు.ఇప్పుడేమో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు సంపూర్ణ రైతు రుణమాఫీ కాలేదు అని ప్రకటిస్తాడు.ఇంకో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాత్రం మిగతా పెండింగ్ ఉన్న 18 లక్షల మంది రైతులకు 13 వేల కోట్ల రైతు రుణమాఫీ డిసెంబర్ లో చేస్తాం అని ప్రకటిస్తాడు.మరి శనివారం మహబూబ్ నగర్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పండగా అనే కార్యాక్రమంకు వస్తూ ఈరోజు 3 వేలకోట్ల రైతు రుణమాఫీ రిలీజ్ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.పాలమూరు నుంచి ముఖ్యమంత్రి ఐతే జిల్లాకు మేలు జరుగుతుంది అని ఇక్కడి ప్రజలు అనుకుంటే ముఖ్యమంత్రి అయి ఏడాది పూర్తి కావస్తుంది ఒక్క ప్రాజెక్టు కూడా మొదలు పెట్టలేదని విజయ్ ఆరోపించారు.ఎంఠరగబెట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబరాలు చేసుకుంటున్నారన్నారు.కార్యాక్రమంలో బీచుపల్లి,ప్రతాప్ రెడ్డి,టవర్ మఖ్బుల్,శ్రీకాంత్, రమేష్,నర్సింహా, తిమ్మప్ప, బాలస్వామి పాల్గొన్నారు.

రైతు సదస్సుకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు







నవతెలంగాణ- గట్టు

గట్టు మండలం కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బస్సుల్లో బయలు దేరిన రైతులు మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ దగ్గరలోని అమిస్తాపూర్ శివారులో జరుగుతున్న రైతు సదస్సు చివరి రోజు కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న సందర్భంగా గట్టు మండలం పల్లే పల్లెకు బస్సులను ఏర్పాటు చేశారు.కార్యక్రమంలోని రామకృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ విజయకుమార్ గట్టు గాజుల సంతోష్ బజారి ,నాయకులు పాల్గొన్నారు

మల్దకల్ : మండలం నుండి ఆయా గ్రామాల లో భారీగా తరలి వెళ్లిన రైతు పండుగ సభకు మల్దకల్ మండల కేంద్రం నుండి బిజ్వారం కుర్తి రావులచెరువు సద్దనోనిపల్లి మంగంపేట అడవి రాహుల్ చెరువు మద్దెలబండ విఠలాపురం మల్లెం దొడ్డి ఎల్కూర్ తదితర గ్రామాల నుండి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశానుసారం మల్దకల్ మాజీ ఎంపీపీ లు వై.రాజారెడ్డి,వై.సత్యారెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల నుండి మాజీ ఎంపీపీ బిజ్వారం నాయకులు బయలుదేరారు

ధరూర్: ధరూరు మండలం అల్లపాడు రేవలపల్లి మన్నాపురం గ్రామంలో రైతుల పండుగ బహిరంగ సభకు కాంగ్రెస్ కార్యకర్తలు వెళ్లారు.

ఇటిక్యాల : జోగుళాంబ గద్వాల్ జిల్లాలో ఎర్రవల్లి మండలం శనివారం మహబూబ్ నగర్ లో జరగనున్న రైతు సదస్సు పండుగకు కాంగ్రెసు మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ పిలుపు మేరకు ఛలో మహబూబ్ నగర్ సభకి రైతులకు పయనం .ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మన పాలమూరు ముద్దుబిడ్డ ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొని రైతు కూలీల గురించి రైతన్నల వ్యవసాయ పనిముట్ల రుణమాఫీ బోనస్ రైతుల సంక్షేమ పథకాలను ఉద్దేశించి ప్రసంగించనున్నరు. ఎర్రవల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ కుటుంబ సభ్యులు వేళ్లారు.

పెండింగ్ సర్వే డబ్బులు విడుదల చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు



నవతెలంగాణ-నారాయణపేట

రెండు సంవత్సరాలుగా పెండింగులో ఉన్న లెప్రసి సర్వేల డబ్బులు వెంటనే విడుదల చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం దగ్గర ఆశలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.వెంకట్రామా రెడ్డి, బలరాం మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న లెప్రసి సర్వే డబ్బులు, 2024 పల్స్ పోలియో డబ్బులు ఇవ్వలేదని వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత సర్వేల డబ్బులు చెల్లించిన తర్వాతనే డిసెంబర్ 2 నుంచి చేపట్టే లెప్రసీ సర్వేను ప్రారంభించాలని కోరారు. ఆశాలకు ఇచ్చే పారితోషకమే అరకొరగా ఉండగా ఆ సర్వే ఈ సర్వే అంటూ సర్వేల పేరుతో ఆశలతో వెట్టిచాకిరి చేయించుకోవడం తగదని అన్నారు. కమిషనర్ కార్యాలయంలో అడిగినచో బడ్జెట్ ముందే పంపామంటున్నారు. జిల్లాలో బడ్జెట్ రాలేదంటున్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో డీఎం అండ్ హెచ్‌ఓ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలమణి, నాయకులు రాధిక, సవేరా బేగం, సంగీత, రాణి, వి.రాధిక, అనురాధ, శాంతి, నిర్మల, జయమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు హెల్త్ ఇన్సూరెన్స్ చేసుకోవాలి



నవతెలంగాణ-ఊట్కూర్

లేబర్ కార్డు ఉన్న వారు హెల్త్ ఇన్సూరెన్స్ వినియోగించుకోవాలని సీఎఫ్‌సీ స్టాఫ్ అబ్బాస్, చందాపురం నరేష్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని అంబేద్కర్ నగర్‌లో లేబర్ కార్డు ఉన్నవారికి హెల్త్ చెకప్ చేసి రక్త పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వం కల్పించే పథకాలను సద్వినియం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓఎంఐఎఫ్ కార్యకర్త హాజమ్మ, ఆశ కార్యకర్త లక్ష్మి, సామాజిక కార్యకర్త నారాయణ, లేబర్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

తమ హక్కుల గురించి చైతన్యాన్ని అలపర్చుకోవాలి



నవతెలంగాణ-ఊట్కూర్

తనకున్న హక్కుల గురించి చైతన్యాన్ని అలాపరచుకోవటం చాలా ముఖ్యం హక్కుల గురించి అవగాహన వచ్చినప్పుడు తన రక్షణ కోసం ప్రభుత్వం తీర్చిన చట్టాలను ఉపయోగించుకుని ధైర్యం వస్తుందని సఖి ప్రతినిధులు కవిత చంద్రకళ అన్నారు. సఖి సేవలపై మహిళలకు మండల కేంద్రమైన ఉట్కూర్ లోని రైతు వేదిక భవనంలో శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై హింసకు వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. హింసకు వ్యతిరేకంగా గళం విప్పడం హింస తన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్నప్పుడు తనకున్న హక్కుల గురించిన చైతన్యాన్ని అలవర్చుకోవడం చాలా ముఖ్యం. హక్కుల గురించి అవగాహన వచ్చినప్పుడు తన రక్షణ కోసం ప్రభుత్వం తెచ్చిన చట్టాలను ఉపయోగించుకునే ధైర్యం వస్తుందన్నారు. ఎలాంటి సహాయ సంస్థలు అందుబాటులో ఉన్నాయో తెలుసుకోగలుగుతారన్నారు. ఈ అవగాహన మహిళలందరికీ చాలా అవసరం ఇంట్లో హింస జరిగినప్పుడు గృహింస నిరోధక చట్టం 2005 బాధితులకు రక్షణగా ఉంటుందన్నారు. 181 ఉమెన్ హెల్ప్ లైన్‌కు ఫోన్ చేసి సఖి సెంటర్‌కు రిఫర్ చేయడం ద్వారా ఆమెకు అండగా ఉంటుందన్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాలలోనూ అందుబాటులో ఉన్న సఖి సెంటర్లు బాధిత మహిళలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఇవ్వడానికి ఏర్పాటై ఉన్నాయన్నారు. అందుకే మహిళలందరికీ 181 హెల్ప్ లైన్ నెంబర్ గురించి తెలియాలి. ఈ నెంబర్‌కి కాల్ చేస్తే తెలంగాణలోని అన్ని జిల్లాలకు సఖి సెంటర్లు అందుబాటులో వస్తాయన్న విషయం వారికి తెలియచెప్పాలన్నారు. గృహహింసను మౌనంగా భరించకుండా 181 ఫోన్ చేసి తమ జిల్లాలోని సెంటర్ సేవలను ఉపయోగించుకోవాలి. మౌనం వీడండి భయపడకండి ఫిర్యాదు చేయండన్నారు. మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్లు గీత, అంజమ్మ అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు రూ.12వేల జీవన భృతి అమలు చేయాలి : ఏఐపీకేఎంఎస్

నవతెలంగాణ-నారాయణపేట

జిల్లా కేంద్రంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మికులు అంబేద్కర్ చౌరస్తా నుంచి స్వామి వివేకానంద మున్సిపల్ పార్కు వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. వ్యవసాయ కార్మికులకు రూ.12 వేల జీవన భృతిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ పనుల్లో సగభాగమైన వ్యవసాయ కూలీలు 50శాతం పైగా కూలీలు ఉన్నారని, వీరు కేవలం కూలీల పైన ఆధారపడి జీవిస్తున్నారని, సంవత్సరం పొడవైన వ్యవసాయం పనులు దొరకడం కష్టమైందన్నారు. పని దినాల్లో ఆశించినంత డబ్బు దొరకక కష్టాలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ 45 లక్షల కోట్లలో గాని రాష్ట్ర బడ్జెట్ 2.91 లక్షల కోట్లలో గాని కూలీలకు ఎలాంటి బడ్జెట్ కేటాయించలేదన్నారు. సమగ్ర చట్టం కూడా లేదన్నారు. రాష్ట్ర తెలంగాణ కాంగ్రెస్ సర్కారు కూలీలకు ప్రత్యేకంగా జీవన భృతి కింద 12 వేల రూపాయల సంవత్సరానికి ఇస్తున్నట్లు హామీ ఇచ్చారు. 6 గ్యారెంటీలో భాగంగా అమలు చేస్తామన్నారు. ఏడాది పూర్తి కావస్తున్న హామీ నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల అప్పుడు హామీ ఇచ్చి తదనంతరం హామీలను తుంగలో తొక్కడం మోసం చేయడం పాలక రాజకీయ పార్టీలకి పరిపాటి అయిందన్నారు. నారాయణపేట గీత బీడీ కార్మికులకు నెలకు పింఛన్ రెండు వేల రూపాయలు చొప్పున ఇస్తున్న విధంగానే వ్యవసాయ కూలీలకు కూడా సంవత్సరానికి రూ.24వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీ ప్రకారంగా సంవత్సరానికి రూ.12 వేల జీవనభృతిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు పాల్గొన్నారు.



వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్‌ను విమర్శించడం తగదు

- వికలాంగుల రాజ్యాధికా రసాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగేష్ గౌడ్

నవతెలంగాణ-ఊట్కూర్

వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్‌ను విమర్శించడం తగదని వికలాంగుల రాజ్యాధికార సాధాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగేష్ గౌడ్ అన్నారు. శనివారం వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అలాయ్ బలై కార్యక్రమంలో మందకృష్ణ పై నోటికొచ్చినట్లు తిట్టారని, కొంతమంది దివ్యాంగ వీరయ్య వర్మను నాన్న రకాలుగా దూషిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు.

ప్రత్యక్షంగా ఉండి చైర్మన్ మాటలు విని మీరు మాట్లాడుతున్నారా.. ఒకవేళ వెన్నుంటే మీరు ఏమన్నా మాట్లాడుతున్నారా అని అనుమానం వ్యక్తం చేశారు. మందకృష్ణ అవమానపరిచినట్లు మాట్లాడలేదన్నారు. ప్రత్యక్ష సాక్ష్యం ప్రతి మాటలో కృష్ణ అన్న అని గౌరవంతోనే మాట్లాడారన్నారు. చైర్మన్ బాధ్యతలు తీసుకున్న కొద్దికాలంలోనే దివ్యాంగులకు ఇచ్చే పరికరాల శాతాన్ని 40శాతానికి కుదించారన్నారు. నిరుద్యోగులకు ప్రత్యేకమైన యాప్‌ని ఏర్పాటు చేశారన్నారు. త్వరలో ఇచ్చిన మాట ప్రకారం రూ.6వేల పింఛన్ ఇప్పించడానికి ప్రయత్నం చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలలు బంద్ ప్రశాంతం



నవతెలంగాణ-క్రిష్టా

ఫుడ్ ఫాయిజన్ ఘటనలపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసనగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్ పిలుపునివ్వడంతో శనివారం క్రిష్టా మండలంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలలను బంద్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో వరుసగా ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించకుండా సరియైన చర్యలు తీసుకోకుండా విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే విధంగా వ్యవహరిస్తుందని వాపోయారు. ప్రభుత్వ పాఠశాలల్లో, సామాజిక వసతి గృహాల్లో, గురుకులాల్లో, కేజీబీవీలో అనేక సమస్యలతో విద్యార్థులు సమతమవుతున్నా ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టనట్టుగా వ్యవహరిస్తుందన్నారు. అలాగే మధ్యాహ్న భోజనం నాణ్యత లేకపోవడం వల్ల రాష్ట్రంలో వరుసగా ఫుడ్ పాయిజన్ సంఘటన జరుగుతున్నాయన్నారు. ఈ ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరగడానికి కారణం విద్యారంగానికి అతి తక్కువ నిధులు కేటాయించడం కారణమన్నారు. అలాగే మధ్యాహ్నం భోజనం పెరిగిన ధరల కనుగుణంగా మధ్యాహ్నం భోజనం ధరలు పెంచాలన్నారు. అలాగే రాష్ట్రంలో ముఖ్యమైన విద్యారంగానికి మంత్రి లేకుండానే సంవత్సరం గడిచిపోయినా ఈ సమస్యల పైన కనీస సమీక్ష నిర్వహించే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులు చదువుతున్నందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారా అని ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని విద్యాశాఖ మంత్రిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సూర్య ప్రకాష్ నాయుడు, మహేష్, రమేష్ పాల్గొన్నారు.



ఊట్కూర్ : ప్రభుత్వ పాఠశాల ఫుడ్ పాయిజన్ నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు రాష్ట్రవ్యాప్త ప్రభుత్వ పాఠశాల బంద్ పిలుపులోని భాగంగా పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బిజ్వార్, పులిమామిడి, అవసలోనిపల్లి, పెద్ద జెట్రం, ముగ్ధంపూర్, నిడుగుర్తి గ్రామాలలోని పాఠశాలలో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నాయకులు కృష్ణ, పీవైఎల్ నాయకులు బాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి నియమించాలన్నారు. ఫుడ్ పాయిజన్‌కు కారకులైన వారిని వెంటనే శిక్షించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మండలం అనేక పాఠశాలలో మౌలిక వసతులు లేక అనేక పాఠశాలలో విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారన్నారు. వంట గదులు శుభ్రం లేక, మంచినీటి సౌకర్యం లేక మనఊరు - మనబడిలో సెలక్షన్ అయినా పాఠశాలలో నిర్వహిస్తున్నటువంటి భవనాలను ఇప్పటివరకు పూర్తి చేయకపోవడం వలన విద్యార్థులు అనేక అవస్థలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆరోపించారు. సమస్యలు పరిష్కారం కాకపోతే పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ, పీవైఎల్ నాయకులు అశోక్, వెంకటేష్, భాస్కర్, కృష్ణ, గణేష్, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ : వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో బంద్‌కు పిలుపునియ్యడంలో భాగంగా నారాయ ణపేట జిల్లా, ధన్వాడ మండల కేంద్రంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ చేయించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ మండల అధ్యక్ష డు మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరిం చాలన్నారు. ప్రభుత్వ హాస్టల్స్, గురుకులాలు, ప్రభుత్వ స్కూల్స్‌లో అందిస్తున్న మధ్యాహ్న భోజనం కలుషితమై విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు విట్టల్పాల్, పరశురాం, సంతోష్ విద్యార్థులు పాల్గొన్నారు.



రైతు పండుగకు తరలిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-మక్తల్

తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఎడాది పూర్తికావస్తున్న సందర్భంలో పాలమూరు జిల్లా కేంద్రంలో రైతు పండుగ సభకు పెద్ద ఎత్తున మక్తల్ నియోజవర్గం నుంచి రైతన్నలు తరలివెళ్లగా నియోజవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి వాహనాలను ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి కేవలం ఒక్క ఏడాదిలోనే రైతుల సంక్షేమం కోసం 54 వేల 280 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. ఇందులో రెండు లక్షల రుణమాఫీ కింద దాదాపు 22 లక్షల మందికి పైగా రైతులకు 18 వేల కోట్లు వారి ఖాతాలో జమ చేసామన్నారు. దీంతోపాటు





ఉచిత విద్యుత్ పెట్టుబడి సాయం రైతు బీమా, పంట నష్టం కింద ఎకరానికి రూ.10వేల ఆర్థిక సాయం, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ఇతర వ్యవసాయ సబ్సిడీల రూపంలో కేవలం ఏడాదిలోనే రూ.54వేల కోట్లకు పైగా ఖర్చు చేశామన్నారు. ఇంత భారీ స్థాయిలో గతంలో ఏ ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. రైతన్నల సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని చెప్పారు. రైతు పండుగ సభకు తరలిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతన్నలు తదితరులు ఉన్నారు.

ఊట్కూర్ : మహబూబ్‌నగర్‌లో జరిగే రైతు పండుగ బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మండలంలోని 23 గ్రామ పంచాయతీల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, రైతులు ప్రత్యేక వాహనాల్లో బహిరంగ సభకు బయలుదేరారు. మండల కేంద్రమైన ఊట్కూర్‌లో రైతులు, నాయకులు బహిరంగ సభకు ప్రత్యేక బస్సులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు బయలుదేరారు.

క్రిష్టా : ప్రజా పాలన విజయోత్సవాలల్లో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహిస్తున్న రైతు పండుగ బహిరంగ సభకు మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో తరలివెళ్లారు. శనివారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుంచి నాయకులు తరలి వచ్చి ప్రత్యేక బస్సు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. నాయకులు నాగరాజు, ఆనంద్, తిమ్మన్న, జవహర్, నాగేష్, దేవేంద్రప్ప, షాజర అలీ, శరణప్ప, రాచప్ప, తదితరులు ఉన్నారు.

పౌర హక్కులపై ప్రజలకు అవగాహన



నవతెలంగాణ-నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ప్రతి నెలా చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) నిర్వహించడం జరుగుతుంది. నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్, రెవెన్యూ శాఖ అధికా రులు కొన్ని గ్రామాలను సందర్శించి ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వ హించడం జరుగుతుందని తెలిపారు. అన్ని కులాలకు చెందిన వారిని వారితో సమావేశం నిర్వహించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టం 1989 ఈ చట్టం యొక్క విశిష్టత, విని యోగించే విధానాల గురించి, పీఓపీ,(పోక్సో చట్టం), పీసీఆర్(పౌర హక్కుల రక్షణ చట్టం) చట్టాలను అమలు చేయు విధానం గురించి అవగాహన కల్పించి, వారిలో చైతన్యం తీసుకురావడం కుల వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పిం చడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందన్నారు.

నేటి నుంచి అంబేద్కర్ దూరవిద్య తరగతులు

నవతెలంగాణ-నారాయణపేట

డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 1, 2, 3వ సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు 1, 3, 5వ సెమిస్టర్ తరగతులు 01-12-2024 అనగా నేటి ఆదివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు తరగతులు నిర్వహిస్తున్నట్లు కళాశాల సమన్వయకర్త భాస్కర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

డీఈఓకు ఘన సన్మానం



నారాయణపేట : పేట విద్యాశాఖ అధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించిన గోవిందరాజులును శనివారం టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో డీఈఓ కార్యాల య ఆవరణలో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె.బాలా జీ, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటస్వామి, కార్యదర్శి రాఘవేంద్ర చారి ఉన్నారు.

నారాయణపేట జిల్లా విద్యాధికారిగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన గోవిందరాజులును పీఆర్టీయూ టీఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు వై.జనార్దన్ రెడ్డి, గౌరవాధ్యక్షులు తిరుపతి, సంఘం సభ్యులు మర్యా దపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కార్యాలయం సూపరింటెండెంట్ నర్సింహా రెడ్డి, ఎస్ఓలు శ్రీనివాస్, నాగార్జున రెడ్డి, కార్యాల యం సిబ్బంది, యాదయ్య శెట్టి, పిఆర్టియు నాయకులు ఎం.రఘువీర్, సత్య నారాయణ రెడ్డి, ఎం.జనార్దన్, నర్సింహా రెడ్డి, జహీరోద్దీన్, రమేష్, నరేష్, బాలాజీ, రవి కుమార్, నగేష్, రాములు, విశ్వనాథ్, గోపాల కృష్ణ, సందీప్, వెంకటప్ప, శ్రీనివాస్, మహేష్, విజయ్ కుమార్‌తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి పాలమూరు జిల్లా కట్టు బడి ఉన్నాం

- ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు గ్రీన్ ఛానల్‌లో నిధులు ఏర్పాటు చేసి 20 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే తన ధ్యేయమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఇందుకోసం సహచర మంత్రివర్గం సహకారం అందించాలని కోరారు. మూడు రోజులపాటు మహబూబ్నగర్ జిల్లా, భూత్పూర్ మండలం, అమిస్తాపూర్ వద్ద నిర్వహించిన రైతు పండుగ ముగింపు కార్యక్రమానికి శనివారం అయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. లక్షకు పైగా రైతులు హాజరైన ఈ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ కొడంగల్ లో పారిశ్రామిక వాడను ఏర్పాటు చేసి 25,000 మంది యువతకు ఉద్యోగాలు ఇచ్చి తీరుతానని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు 60 వేల కోట్ల రూపాయల వడ్డీ చెల్లించడం జరిగిందని, ఇప్పటివరకు 72 లక్షల మంది రైతులకు 54 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలను మాట తప్పకుండా అమలు చేయడంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదలుకొని, ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇచ్చామని, 2 లక్షల లోపు బుణాలున్న 25 లక్షల రైతు కుటుంబాలకు 21 వేల కోట్ల రూపాయలు రైతు రుణమాఫీ చేశామన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయనంతగా రుణమాఫీ చేశామని అన్నారు.కొడంగల్ లో పారిశ్రామిక వాడ ఏర్పాటుకు తమ ప్రభుత్వం కషి చేస్తుంటే లగచర్ల సంఘటనలో భూసేకరణ కు అడ్డుపడి అమాయక గిరిజనులను జైలు పాలు చేశారన్నారు. గతంలో మహబూబ్నగర్ జిల్లాలో ప్రాజెక్టుల కోసం భూసేకరణ చేస్తే తాము ఏ రోజు అడ్డుకోలేదని చెప్పారు.పాలమూరు జిల్లాలో ఇంత పెద్ద ఎత్తున నిర్వహించిన రైతు పండుగ తెలంగాణ నాలుగు కోట్ల రైతాంగానికి ఒక గొప్ప సందేశమని అన్నారు..కార్యక్రమంలో దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి , రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి ,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్



అలీ,నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి, మహబూబ్నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి, వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు రాజేష్ రెడ్డి, మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి,రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లేల చిన్నారెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ అధ్యక్షులు కోదండ రెడ్డి, రాష్ట్ర సీనియర్ ఐఏఎస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

పాలమూరు రంగారెడ్డికి జీవో తామే ఇచ్చాం..
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

గత ప్రభుత్వం కష్ణా నది ద్వారా ఉమ్మడి పాలనూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు నీళ్లు ఇవ్వకుండా ఎడారిగా మార్చింది అన్నారు. 2004లో తాము అధికారంలో ఉన్నప్పుడే జూరాల, కోయిల్ సాగర్, భీమా, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, పాలమూరు -రంగారెడ్డి మొదలు పెట్టామని, పాలమూరు రంగారెడ్డికి జీవో తామే ఇచ్చామన్నారు.

రైతులకు రెండు లక్షల రుణమాఫీ..
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ తో పాటు, గత ప్రభుత్వం చేయకుండా నిలిపివేసిన రైతు బీమాకు 7000 కోట్లు రూపాయలు కట్టామని, మద్దతు ధర చెల్లించడమే కాకుండా, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొంటున్నామని, దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రాలలో మనమే ముందున్నామని, వరికి 3100 చెల్లించి రైతు ఇంటి దగ్గర వచ్చి ధాన్యాన్ని కొంటున్నారని, రైతులు ఆయిల్ పామ్ వంటి పంటలను వేయాలని కోరారు.

సంక్షేమం సమానంగా అందిస్తున్నాం..
- జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

దేశ చరిత్రలోనే ఎవరు చేయని రీతిలో రుణమాఫీ చేసింది తమ ప్రభుత్వం అని, దీంతోపాటు కులగనన, సమగ్ర కుటుంబ సర్వే, దళిత సమ సమాజం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, అభివద్ధి, సంక్షేమం సమానంగా అందిస్తూ ముందుకు పోతామన్నారు .

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది..
- రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కష్ణారావు

గతంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో 8 లక్షల ఎకరాలకు నిరందించేందుకు ప్రాజెక్టులు రూపొందించడం జరిగిందని, అవన్నీ పెండింగ్లో ఉండగా, పాలమూరు- రంగారెడ్డి సైతం పెండింగ్లో ఉందని, వాటిని పూర్తిచేయాలని, గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడ్డు ఆర్థిక పరిస్థితులను ఎదుర్కొంటూ ముందుకు వెళుతున్నట్లు చెప్పారు.

ప్రతి క్షణం రైతుల శ్రేయస్సు కోసమే
- ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

ప్రతి క్షణం రైతుల శ్రేయస్సు కోసమే పని చేస్తున్నదని, 9 నెలల్లో 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు .

బ్యాంకు ఖాతాలో నేరుగా డబ్బులు జమ చేస్తున్నాం : మంత్రి సీతక్క

రైతులు సంతోషంగా ఉండాలన్న ఉద్దేశంతో 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, రైతుల ధాన్యాన్ని మద్దతు ధరకు కొనడమే కాకుండా బోనస్ ఇచ్చి రైతులు బ్యాంకు ఖాతాలో నేరుగా డబ్బులు జమ చేస్తున్నామని చెప్పారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
ఉమ్మడి మహబూబ్‌నగర్
ఆదివారం | డిసెంబర్ 01, 2024 | www.navatelangana.com

రైతు పండుగ బహిరంగ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

నవ తెలంగాణ- నర్వ

ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహిస్తున్న రైతు పండుగ బహిరంగ సభకు నర్వ మండల కాంగ్రెస్ బీసం చెన్నయ్య సాగర్ నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు.శనివారం నర్వ మండల కేంద్రం తో పాటు ముఖ్ండలం లోని ప్రతి గ్రామాల నుంచి మహబూబ్‌నగర్ బహిరంగ సభకు తరలి వెళ్తున్న వాహనాన్ని చెన్నయ్య,సాగర్ ప్రారంభించి పంపిం చారు..కార్యక్రమంలో నాయకులు పొలిస్ జగన్ మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ మల్లా రెడ్డి,ఎఒ,ఎఈఒలు ఇతర నాయకులు, మహిళా సంఘాల నాయకులు తదితరులు వెల్లారు.



రైతు పండుగ దృశ్యమాలిక

ముగిసిన రైతు పండుగ













సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు గ్రీన్ ఛానల్ లో నిధులు ఏర్పాటుచేసి 20 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే తన ధ్యేయమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఇందుకోసం సహచర మంత్రివర్గం సహకారం అందించాలని కోరారు.మూడు రోజులపాటు మహబూబ్‌నగర్ జిల్లా, భూత్పూర్ మండలం, అమిస్తాపూర్ వద్ద నిర్వహించారు.కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,మంత్రి సీతక్క,దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ,నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి, మహబూబ్నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి, వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు రాజేష్ రెడ్డి, మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లేల చిన్నారెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ అధ్యక్షులు కోదండ రెడ్డి, రాష్ట్ర సీనియర్ ఐఏఎస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.వేలాదిగా రైతుల తరలివచ్చి రైతు పండుగను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి















